తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 301 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | ఆదివారం 17.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-


## 25 ఏళ్ల తర్వాత
# తెలంగాణలో 'ఎస్ఐఆర్'
### - జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ

- జూన్ 25 నుంచి జులై 24 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ
- ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు
- జులై 31న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల
- జులై 31-ఆగస్టు 30 మధ్య అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా

విజేత, హైదరాబాద్, మే 16 : తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన మీడియాతో పంచుకున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు అధికారులు, బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయన్నారు. అందులో ఒకటి నింపి తిరిగి బీఎల్‌వోలకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రెండో ఫామ్‌ను ఓటరు తమ వద్దే అక్‌నాలెడ్జ్‌మెంట్ కింద ఉంచుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు కోసం voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ చేసుకోవచ్చన్నారు.



ఈ ఎన్యుమరేషన్ ఫామ్‌ల ఆధారంగా జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. దీన్ని రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. అలాగే వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ డ్రాఫ్ట్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలియజేయొచ్చని సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిశీలించిన తర్వాత అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 25 ఏళ్ల క్రితం ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియ జరిగిందని గుర్తుచేశారు.

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు - జస్టిస్ సూర్యకాంత్



- నకిలీ, బోగస్ డిగ్రీలతో వృత్తిలోకి ప్రవేశించే వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించినట్లు వెల్లడి
- కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన
- భారత యువత పట్ల తాను గర్వపడుతున్నానన్న జస్టిస్ సూర్యకాంత్

విజేత, న్యూ ఢిల్లీ, మే 16 : కొంతమందిని తాను పరాన్నజీవులుగా లేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని ఆయన వివరణ ఇచ్చారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో ఈ వృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశిస్తూ తాను ఆ వ్యాఖ్యలు చేశానని అన్నారు. ఇలాంటి వారే మీడియా, సోషల్ మీడియాతో పాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నారు. అందుకే అలాంటి వారిని పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు....

2

## బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం - సైబరాబాద్ సీపీ



- నార్సింగిలోని పోలీస్ అకాడమీ వద్ద అరెస్టు చేసినట్లు వెల్లడి
- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నామన్న సీపీ
- ఈ నెల 8న బండి భగీరథ్‌పై పోక్సో కేసు

2

## హైదరాబాద్ లో భూముల విలువను పెంచబోతున్నాం - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- శాస్త్రీయ పద్ధతిలో భూముల మార్కెట్ విలువను సవరించబోతున్నామన్న పొంగులేటి
- కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కనీసం రూ. 15 లక్షల వరకు పెరిగే అవకాశం
- రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాలు ప్రామాణికంగా ధరల పెంపు



విజేత, హైదరాబాద్, మే 16 : తెలంగాణలో భూముల మార్కెట్ విలువ (రిజిస్ట్రేషన్ ధరల) పెంపుదలపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్‌డేట్ ఇచ్చారు. రాష్ట్రంలో త్వరలోనే శాస్త్రీయ పద్ధతిలో భూముల మార్కెట్ విలువను సవరించబోతున్నామని వెల్లడించారు. హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలలో భూముల విలువ భారీగా పెరిగే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాలను ప్రామాణికంగా తీసుకుని ఈ ధరల పెంపు ఉంటుందని వివరించారు. ఈ శాస్త్రీయ సవరణల వల్ల కొన్ని ప్రాంతాలలో మార్కెట్ విలువ కనీసం రూ. 15 లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థికవేత్త అరవింద్ సుబ్రహ్మణ్యం కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా గతంలో రెండు సార్లు భూముల విలువను పెంచిందని మంత్రి గుర్తుచేశారు. అయితే, చివరిగా 2022 ఫిబ్రవరిలో భూముల మార్కెట్ విలువను సవరించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌కు రూ.10 పెరిగే అవకాశం!



విజేత, హైదరాబాద్, మే 16 : భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పైన రూ.10 వరకు పెరిగే అవకాశముందని ఎంకే గ్లోబల్ విశ్లేషకులు పేర్కొన్నారు. అయితే ఈ పెంపు ఒకేసారి లేదా దశలవారీగా ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై సగటున రూ.3 పెంచుతూ శుక్రవారం భారత చమురు రంగ కంపెనీలు నిర్ణయించాయి. సమీప భవిష్యత్తులో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తత కారణంగా రాబోయే రోజుల్లో అంతర్జాతీయంగా ఇంధన ధరలు భారీగా పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో చమురు కంపెనీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక నష్టాల నుంచి బయటపడేందుకు రూ.3 పెంచాయని, కానీ ఈ పెంపు చాలదని ఎంకే గ్లోబల్ విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు మూడు వారాల్లో దశలవారీగా పెరుగుదల ఉండవచ్చని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో ధరల పెరుగుదలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం వసూలును దాదాపు నిలిపివేసింది. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు కూడా లాభాలను వదులుకుని అధిక వ్యయాన్ని భరించాయి. ఇలాంటి పరిస్థితుల్లో కంపెనీలు ఇంధన ధరలు పెంచుతున్నాయి. నిన్న పెరిగిన స్వల్ప పెరుగుదల కూడా కంపెనీల రోజువారీ నష్టాలను కొంతమేర తగ్గించిందే తప్ప తొలగించలేదు.

## నా కుమారుడ్ని పోలీసులకు అప్పగించాను - బండి సంజయ్ సంచలన ప్రకటన



- పోక్సో కేసులో పోలీసులకు లొంగిపోయిన బండి భగీరథ్
- కుమారుడిని తానే న్యాయవాదుల ద్వారా పోలీసులకు అప్పగించానని ప్రకటించిన బండి సంజయ్
- చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేసిన కేంద్రమంత్రి
- తాను ఏ తప్పు చేయలేదని భగీరథ్ చెబుతున్నాడన్న సంజయ్
- త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశాభావం

2

## ఈసారి ముందే రుతుపవనాలు.. కానీ 'ఎల్ నినో' గండం..!



- కేరళలోకి ఈ నెల 26నే ప్రవేశించనున్న నైరుతి రుతుపవనాలు
- ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతంపై ఆందోళన
- సాధారణం కన్నా తక్కువ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ
- వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- గతంలోనూ ఎల్ నినోతో పంట నష్టం, నీటి కొరత

2


B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

**కావలెను**

విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.

**సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.**

సంప్రదించుటకు : 7702866885, 9059324231

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

## - ప్రధాని మోదీకి కవిత లేఖ

విజేత, హైదరాబాద్, మే 16 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం. కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన ఈ కేసులో దర్యాప్తు, తదుపరి విచారణ పూర్తి స్వాతంత్ర్యంతో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని కవిత తన లేఖలో నొక్కిచెప్పారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడాలంటే, ఈ కేసుపై ఎలాంటి రాజకీయ ప్రభావం ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. "అందువల్ల ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అని కవిత కోరారు. ఈ చర్య ద్వారా మైనర్ల భద్రతకు, న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న బలమైన సందేశం ప్రజల్లోకి వెళుతుందని ఆమె పేర్కొన్నారు. 17 ఏళ్ల



బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 8న బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# పోట్టేళ్ల పోట్లాట... మధ్యలోకి వెళ్లిన కాపరి బలి!

విజేత, పెనుబల్లి, మే 16 : ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఉప్పలచెలక గ్రామంలో ఘోరం జరిగింది. రెండు పొట్టేళ్ళ మధ్య జరిగిన పొట్లాటను ఆపబోయిన గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉప్పలచెలక గ్రామానికి చెందిన కుటుంబరావు అదే గ్రామానికి చెందిన వీర్రాజు అనే రైతు వద్ద గొర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. ఈ నెల 10వ తేదీన కుటుంబరావు గొర్రెలను మేపడానికి గ్రామంలోని కొత్తచెరువు ప్రాంతానికి తీసుకువెళ్లాడు. అక్కడ రెండు పొట్టేళ్ళు తీవ్రంగా కొట్టుకోవడం ప్రారంభించాయి. దీంతో వాటిని ఆపడానికి కుటుంబరావు వెళ్ళాడు. అప్పటికే ఆవేశంగా కొట్టుకుంటున్న రెండు పొట్టేళ్ళు మధ్యలోకి వచ్చిన కుటుంబరావుపై దాడి చేశాయి. పొట్టేళ్ళ దాడిలో తీవ్రంగా గాయపడిన కుటుంబరావు స్పృహతప్పి పడిపోయాడు. సమీపంలోనే పశువులను కాస్తున్న ఓ మహిళ గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. వారు 108కి సమాచారం ఇచ్చారు. అతనిని సమీపంలోని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ కుటుంబరావు ఈరోజు మృతి చెందాడు. అతడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# ఎన్నారైకి రూ.24 కోట్ల మేర టోకరా వేసిన తెలంగాణ నేత!

విజేత, హైదరాబాద్, మే 16 : వ్యాపారంలో పెట్టుబడుల పేరుతో ఓ ఎన్ఆర్ఐని రూ.24.53 కోట్లు మోసం చేశారన్న ఆరోపణలపై బీజేపీ నేత, ప్రముఖ వ్యాపారవేత్త గజ్జల యోగానంద్‌పై కేసు నమోదైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబరాబాద్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. పోలీసుల కథనం ప్రకారం, అమెరికాలో నివసించే పవన్ కుమార్ నల్లమల అనే ఎన్ఆర్ఐకి, మంజీరా హోటల్స్ అధినేత అయిన యోగానంద్‌తో 2014 నుంచి వ్యాపార పరిచయం ఉంది. 2019లో పవన్ కుమార్ భారత్‌కు వచ్చినప్పుడు, తన వ్యాపారాల్లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని యోగానంద్ నమ్మించారు. ఆయన మాటలు విశ్వసించిన పవన్ కుమార్, 2019 నుంచి 2024 మధ్య విడతల వారీగా మొత్తం రూ.24.53 కోట్లు పెట్టుబడిగా సమకూర్చారు. అయితే, డబ్బు తీసుకున్న యోగానంద్.. ఆ మొత్తానికి సంబంధించిన షేర్లను పవన్ కుమార్ పేరిట బదిలీ చేయలేదు. బాధితుడు పలుమార్లు అడిగినా స్పందన లేకపోవడంతో, 2024 నవంబర్‌లో విశ్వాసం కోసం ఇరువురి మధ్య ఒక అవగాహన ఒప్పందం కూడా జరిగింది. నిధులు అందినట్లు అంగీకరిస్తూ, త్వరలోనే షేర్ల బదిలీ పూర్తి చేస్తానని యోగానంద్ ఆ ఒప్పందంలో హామీ ఇచ్చారు. ఆ హామీతో పవన్ కుమార్ అమెరికా వెళ్లగా, వాట్సాప్ ద్వారా సంప్రదించినప్పుడు యోగానంద్



తప్పించుకు తిరిగారని, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ పూర్తయిందని తప్పుడు సమాచారం ఇచ్చారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2025 డిసెంబర్‌లో భారత్‌కు తిరిగొచ్చి ఆరా తీయగా, షేర్లు తన పేరు మీదకు బదిలీ కాలేదని తెలియడంతో మోసపోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్యాంటు జేబుల్లో రూ.5.5 కోట్ల విలువైన బంగారం దాచిన భారత సంతతి వ్యక్తి అరెస్టు

- **ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు**
- **ప్రత్యేకంగా రూపొందించిన తన ప్యాంటులో బంగారం బిస్కెట్లను పెట్టుకొచ్చిన నిందితుడు**
- **శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఢిల్లీకి వచ్చిన విమానం**

విజేత, హైదరాబాద్, మే 16 :
ప్యాంటు జేబుల్లో రూ. 5.5 కోట్ల విలువైన 115 బంగారు బిస్కెట్లను దాచి అక్రమ రవాణాకు పాల్పడిన భారత సంతతి వ్యక్తిని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ (ఐజీఐ) విమానాశ్రయంలో అధికారులు అరెస్టు చేశారు. ఈ బంగారాన్ని నిందితుడు ప్రత్యేకంగా రూపొందించిన తన ప్యాంటు ప్యాకెట్లలో పెట్టుకుని తీసుకురావడం గమనార్హం. నిందితుడు అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఎయిరిండియా విమానంలో ఢిల్లీకి వచ్చాడు. విమానాశ్రయంలో దిగి గ్రీన్ ఛానల్ మార్గంలో వెళ్ళేందుకు ప్రయత్నించగా, కస్టమ్స్‌కు చెందిన ఎయిర్ ఇంటెలిజెన్స్ విభాగాధికారులు అనుమానించి అడ్డుకున్నారు. అతనిని పూర్తిగా తనిఖీ చేయగా ట్రౌజర్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ప్యాకెట్లలో బంగారు బిస్కెట్లు బయటపడ్డాయి. వాటిని అధికారులు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం

## - సైబరాబాద్ సీపీ

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 16 : మైనర్ బాలిక కుటుంబం ఫిర్యాదుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈరోజు పోలీసుల ఎదుట బండి భగీరథ్ లొంగిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ అంశంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్పందించారు. బండి భగీరథ్‌ను నార్సింగిలోని పోలీస్ అకాడమీ వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. అతడిని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నామని అన్నారు. ఈ నెల 8వ తేదీన బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైంది. కాసేపట్లో పోలీసులు అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. బండి భగీరథ్ దేశం దాటి వెళ్ళిపోకుండా పోలీసులు ఇటీవల లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఐదు బృందాలతో పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో బండి భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

# నా కుమారుడ్ని పోలీసులకు అప్పగించాను

## : బండి సంజయ్ సంచలన ప్రకటన

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 16 : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తన కుమారుడిని న్యాయవాదుల ద్వారా పోలీసులకు అప్పగించినట్లు బండి సంజయ్ స్వయంగా వెల్లడించారు. ఈ కేసులో చట్ట ప్రకారం విచారణకు సహకరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. "చట్టం ముందు నా కుమారుడు అయినా, సామాన్యుడు అయినా అందరూ సమానమే. పోలీసులపై ఉన్న గౌరవంతోనే భగీరథ్‌ను అప్పగించాను. అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందే" అని స్పష్టం చేశారు. తన కుమారుడు ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడని, ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలను న్యాయవాదుల ద్వారా పోలీసుల ముందు ఉంచినట్లు వివరించారు. వాస్తవానికి, ఈ ఫిర్యాదు వచ్చినప్పుడే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని భావించినట్లు సంజయ్ పేర్కొన్నారు. ఆధారాలను చూపేందుకే ఆలస్యం అయిందని అన్నారు. ఇంకా జాప్యం చేయడం భావ్యం కాదని తన బిడ్డను పోలీసులకు అప్పగించినట్టు వివరించారు. ఆధారాలను పరిశీలించి కేసును కొట్టివేస్తారని, తప్పకుండా బెయిల్ వస్తుందని న్యాయవాదులు చెప్పారని ఆయన అన్నారు. ఇవాళే బెయిల్ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైనర్ బాలిక కుటుంబం చేసిన ఫిర్యాదు మేరకు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు

## - జస్టిస్ సూర్యకాంత్

మొదటిపేజీ తరువాయి..
కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువత పట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. నిన్న ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని పేర్కొన్నారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తన పట్ల వారికి గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

# ఈసారి ముందే రుతుపవనాలు

# కానీ 'ఎల్ నినో' గండం!

మొదటిపేజీ తరువాయి..
ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు, ఈసారి మే 26నే తీరాన్ని పలకరించనున్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఇటీవల ప్రకటించింది. మే 28 నాటికి పశ్చిమ తీరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అయితే, ఈ సానుకూల వార్తతో పాటే ఓ ఆందోళనకరమైన అంశం కూడా ఉంది. ఎల్ నినో ప్రభావంతో ఈ సీజన్‌లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే ప్రమాదం పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ శాఖ తన తొలి దశ అంచనాలో, జూన్-సెప్టెంబర్ మధ్య వర్షపాతం 92 శాతం మాత్రమే నమోదై, సాధారణం కంటే తక్కువగా ఉంటుందని పేర్కొంది. రుతుపవనాలు ముందుగా రావడం, మొత్తం వర్షపాతానికి ప్రత్యక్ష సంబంధం ఉండదని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రుతుపవనాల సమయంలో ఏర్పడే అల్పపీడనాలపైనే వర్షపాతం ఆధారపడి ఉంటుందని ప్రైవేటు వాతావరణ సంస్థ 'స్కైమెట్ వెదర్' వైస్ ప్రెసిడెంట్ మహేష్ పాలవత్ వివరించారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడాన్నే ఎల్ నినో అంటారు. దీనివల్ల భారత ఉపఖండం వైపుగా వచ్చే తేమ గాలులు తగ్గిపోయి, వర్షపాతం తగ్గుతుంది. ఈ ఏడాది మే-జూలై మధ్య ఎల్ నినో ఏర్పడేందుకు 82 శాతం అవకాశాలు ఉన్నాయని అంచనా. గతంలో 2015-16లో తీవ్రమైన ఎల్ నినో కారణంగా దేశంలో వర్షపాతం 86 శాతం మాత్రమే నమోదైంది. ముఖ్యంగా మహారాష్ట్రలోని మరాఠ్వాడాలో 40 శాతం లోటుతో తీవ్ర నీటి కొరత, పంట నష్టం సంభవించింది. మొత్తం మీద, రుతుపవనాలు ముందుగా రావడం రైతులకు కొంత ఊరటనిచ్చే అంశమే అయినా, ఎల్ నినో ముప్పు నేపథ్యంలో వ్యవసాయం, నీటి నిల్వలు, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



విజేత

రంగారెడ్డి

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# మహేశ్వరంలో వ్యక్తి అదృశ్యం

విజేత, మహేశ్వరం : మహేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి కనిపించకుండా పోయాడు. మహేశ్వరం గ్రామానికి చెందిన ఎప్పలపల్లి రవీందర్‌రెడ్డి(53) ఈ నెల 10న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. రవీందర్‌రెడ్డి గత కొంతకాలంగా మనస్థాపానికి గురై ఉన్నారు. 10వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లారు. రాత్రి 10 గంటలైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. అనంతరం ఆయన మొబైల్‌ఫోన్ ఇంట్లోనే మరిచిపోయి వెళ్లినట్లు గుర్తించారు. బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో ఆయన కుమారుడు ఎప్పలపల్లి ఉదయ్‌రెడ్డి(26) గురువారం మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రవీందర్‌రెడ్డి ఎత్తు 5.6 అడుగులు, తెల్లని వర్ణం కలిగి ఉంటారని, తెలుగు మాట్లాడగలరని పోలీసులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు సంప్రదించవలసిన నంబర్లు:

★ ఫిర్యాదుదారుడు ఉదయ్ రెడ్డి: 9885770881
★ మహేశ్వరం PS: 8712662684
★ ఇన్‌స్పెక్టర్: 8712662368
★ ఎస్ఐ: 8712662404
★ 988577088,
★ మహేశ్వరం పీఎస్ 8712662684

నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# నేటినుండీ సెంట్రింగ్ పని బంద్

## సెంట్రింగ్ రేట్లు పెంచాలని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన

విజేత, ఇబ్రహీంపట్నం : సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చౌరస్తాలో సెంట్రింగ్ రేట్లు పెంచాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింత పట్ల ఎల్లేశ మాట్లాడుతూ... హైదరాబాదులో ఉన్న కొన్ని సెంట్రింగ్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునివ్వడం జరిగింది , అందుకు వారికి మద్దతుగా ఇబ్రహీంపట్నం బిల్డింగ్స్ అదర్స్ కన్స్ట్రక్షన్ సెంట్రింగ్ యూనియన్ సిఐటియు గా సెంట్రింగ్ రేట్లు పెంచాలని బందు పెట్టారు. నిత్యవసర ధరలు కిరాణా, పెట్రోల్ గ్యాస్ అనేక ధరలు ఎక్కువ పెరిగిపోయాయి, సెంట్రింగ్ కాంట్రాక్టు వాళ్లకు మాత్రమే రేట్లు తక్కువగా ఉన్నాయి, సెంట్రింగ్ మెటీరియల్స్ కూడా విపరీతంగా రేట్లు పెరిగిపోయాయి, కాబట్టి జాక్ సెంట్రింగ్ రేట్లు పెంచాలని, జీరో నుండి పది ఫీట్ల స్లాబ్ ఎత్తు వరకు 51 రూపాయలు ఇవ్వాలని, సెంట్రింగ్ కార్మికులకు ప్రభుత్వము 30 రోజులు ట్రైనింగ్ ఇచ్చి ఐదు లక్షల రూపాయలు సెంట్రింగ్ మెటీరియల్స్ కోసం బ్యాంకు ద్వారా రుణ సబ్సిడీలు ఇవ్వాలని, కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే 20 లక్షల రూపాయలు బీమా సౌకర్యం ఇవ్వాలి, ఈఎస్ఐ ఐదు లక్షల రూపాయలు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యెలమోని స్వప్న,సీఐటీయూ మండల కన్వీనర్ పి.జగన్,సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు రామావత్ మహేష్, కార్యదర్శి కొంగర జంగయ్య, కోశాధికారి చిట్టి రాములు, ఉపాధ్యక్షులు చింత పట్ల మహేందర్, ఎ.సత్యం, సహాయ కార్యదర్శి మంత్రి యాదయ్య, చింతపట్ల కుమార్, డి లింగం, యు రాములు, జరిగే భాష, చిట్టి బాల్రాజ్, మేడిపల్లి సుధాకర్, జనగే నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శనేశ్వర స్వామికి తైలాభిషేకం

- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు
- ప్రత్యేక దర్శనం చేసుకున్న డిప్యూటీ సీఎం సతీమణి, చేవెళ్ల ఎమ్మెల్యే
- శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి వెంకటగిరి ఆశ్రమం సిరిపురం శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు
- కార్య నిర్వహణ అధికారి నరేందర్



విజేత, వికారాబాద్ ప్రతినిధి : అంగరంగ వైభవంగా ఎన్మతల శనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు శని అమావాస్య శనీశ్వరుని జయంతి ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శనీశ్వరునికి ప్రీతి అయినా నల్లని నువ్వుల నూనె నల్లని గుడ్డలతో ప్రత్యేక తైలాభిషేకాలు చేశారు. ప్రత్యేక కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సతీమణి నందిని స్వామివారికి ప్రత్యేక తైలాభిషేకం చేశారు. ఎన్మతల గ్రామ సర్పంచ్ పటేల్ శ్రీకాంత్ గౌడ్ ఆమెకు ప్రత్యేక స్వాగతం పలికి ఆహ్వానించారు. తైలాభిషేకంలో పాల్గొన్న ప్రముఖులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి దూర ప్రాంతాల భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల పోలీసులు పాల్గొని బందోబస్తు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నరేందర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

# వర్షానికి చెరువుల మారిన తుమ్మలూరు రహదారి

- వెంచర్ కారణంగా నిలిచిపోతున్న వర్షపునీరు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- వర్షపు నీరు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి
- వర్షపు నీరు పోయే కుంటలో వెంచర్ నిర్మాణం చేస్తే ఇలాగే ఉంటుంది
- భవిష్యత్తులో భారీ వర్షాలు పడితే వెంచర్ల నిర్మించిన ఇండ్ల పరిస్థితి ఏంటి...?
- అక్కడ పొట్టి కుంట పెట్టుకొని వెంచర్ కి అనుమతులు ఎలా ఇచ్చారు












విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో చిన్న పాటి వర్షం పడితేనే రోడ్డు చెరువు లాగా మారుతుంది, దీనికి ప్రధాన కారణం భారీగా వర్షం పడినప్పుడు పక్కనే ఉన్న పొట్టి కుంటలోకి వర్షపు నీరు వెళ్ళేది కానీ ఇప్పుడు అక్కడ వెంచర్ చేయడం వల్ల చెప్పు నీరు వెళ్లకుండా రోడ్డుపైన చెరువు లాగా మారింది. అధికారులు వెంచర్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలి వెంచర్నిర్వహకులు .వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడితే రోడ్డుతో పాటు వెంచర్ పూర్తిగా మునిగి పోతుంది వెంచర్ నిర్మాణానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే వర్షపు నీరు పోయే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.మహేశ్వరం మండల కేంద్రం లోని నుండి తుమ్మలూరు గ్రామానికి వెళ్లాలంటే ఒకటే మార్గం వర్షం పడితే చాలు రహదారి చెరువుల మారుతుంది మహేశ్వరంలో పోట్టి కుంటలో వెచ్చేర్ చేసి ప్లాట్లు చేయడంతో అందులో ఉన్నటువంటి కాల్వ ద్వారా వచ్చే నీళ్లు ఎటు పోలేక అక్కడ ఉన్న కల్వర్టు లో కి వర్షం నీరు పోవడానికి దారి లేక రోడ్డుపై నిలిచి చెరువుల తలపిస్తుంది తుమ్మలూరు గ్రామానికి వాహనదారులు రాకపోకల కొనసాగించాలంటే ఇబ్బందిగా మారింది ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు గాని వెంచర్ లో ఉన్న కాలువను క్లియర్ చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ నీరు నిలవడంతో మహేశ్వరంలో ఉన్నటువంటి రెండవ వార్డు చెరువుల తలపిస్తుంది అధికారులు తక్షణమే చర్య తీసుకుని ఈ యొక్క సమస్య ను పరిష్కరించాలి కోరుకుంటున్నారు.

# జేసీబీ ఢీకొని రైతు మృతి

- జెసిబి డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం
- హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



విజేత, ఇబ్రహీంపట్నం : కందుకూరు మండల పరిధిలోని వావిళ్లకుంట తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. జేసీబీ వాహనం ఢీకొనడంతో ఓ రైతు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, బండకింది తండాకు చెందిన విశ్లావత్ పంతులు (56), వ్యవసాయం చేసుకుంటూ వావిళ్లకుంట తండాలో నివాసం ఉంటున్నారు. గురువారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఆయన నేనావత్ శంకర్ ఇంటి ముందు రోడ్డుపై నిలబడి ఉండగా, జేసీబీ వాహనాన్ని డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా నడుపుతూ వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆయనకు తీవ్ర రక్తస్రావ గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుమారుడు విశ్లావత్ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటి ఇన్స్పెక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు.

# తండ్రి జ్ఞాపకార్ధంగా వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేసిన పల్లె గోపాల్ గౌడ్




విజేత, ఇబ్రహీంపట్నం : తండ్రి జ్ఞాపకార్థం ఆలయంలో ఫ్రీ వాటర్ ప్లాంట్ ను పల్లె గోపాల్ గౌడ్ ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో శ్రీశనీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదిభట్ల బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు పల్లె గోపాల్ గౌడ్ తన తండ్రి కీర్తిశేషులు పల్లె సుదర్శన్ గౌడ్ జ్ఞాపకార్థంగా వాటర్ ప్లాంట్ (ఫ్రీ-మినరల్ డ్రింకింగ్ వాటర్) ని ఏర్పాటు చేసి శనీశ్వర స్వామి జన్మదిన సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ రాజుతో కలిసి వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ జైలు కె.వి.రమేష్ రాజు, సీనియర్ జర్నలిస్టులు టీఎం.చండీశ్వర్, సూరమోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిజిపి సివి ఆనంద్ కు శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి




విజేత,హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను శనివారంనాడు హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిజిపి సివి ఆనంద్ కు పుష్పగుచ్ఛంను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ నూతన బాధ్యతల్లో డిజిపి విజయవంతం కావాలని, అయన నేతృత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత పటిష్ఠం కావాలని శేర్ నర్సారెడ్డి ఆకాంక్షించారు.తెలంగాణను జీరో క్రైం రేట్ స్టేట్ గా మార్చే లక్ష్యంతో నూతన డిజిపి సివి ఆనంద్ కృషి చేస్తారనే ఆశాభావాన్ని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి వ్యక్తం చేశారు.

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

# పెండింగ్ నీటిపారుదల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి - ఎమ్మెల్యే జీఎస్సార్





విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ నీటిపారుదల పనులను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.రైతులకు సాగునీరు సమృద్ధిగా అందేలా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు శ్రీమతి దనసరీ అనసూయ సీతక్క ,పొన్నం ప్రభాకర్ గౌడ్ ,ఎంపీ బలరామ్ నాయక్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు,శాసన మండలి సభ్యులు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు**



విజేత, పర్వతగిరి : రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు అన్నారు.ఈ మేరకు శనివారంమండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవేందర్ రావు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూసుకోవాలని, క్షేత్ర స్థాయిలో అధికారులు పనిచేస్తున్నారని దేవేందర్ రావు అన్నారు. గత పాలకులు రైతులను, రైతు కూలీలను, కౌలు రైతులను ఏమాత్రం పట్టించుకోలేదని, రైతులను దోచుకుని ప్రశ్నించిన రైతులకు బేడిలు వేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ అని దేవేందర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్వింటాకు 4 నుంచి 6 కిలోల వరకు తాలు,తేమ, తరుగు పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై దోచుకున్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కాంటాలు వేసి వారి అకౌంట్ లో డబ్బులు పడతా ఉంటే చూసి ఓర్వలేక రైతులను రెచ్చగొడుతున్న నాయకుల్లారా ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డ తర్వాత రైతులు ఎంతో ఆనందంగా, చిరునవ్వుతో ఉన్నారని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి కార్యక్రమాలు ఎన్నో తీసుకొచ్చి రైతులను రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతు పక్షాన ఉండే ప్రభుత్వమని, ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. రైతుల సంక్షేమం కోసం దళారీ వ్యవస్థ లేకుండా రైతులకు వ్యవసాయ పనిముట్లు గాని, విత్తనాలు గాని, సబ్సిడీ పనిముట్లు వచ్చినా కూడా రైతులకు నేరుగా అందించే విధంగా అధికారులు, ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు.ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి రైతులు ఆందోళన చెంద వద్దని, రైతు పండించిన ప్రతి గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో శ్రీనగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రామారావు, రోళ్లకల్ సర్పంచ్ దేవిమంగ్యా నాయక్, మాజీ సర్పంచ్ బీలు నాయక్, బీసీ నాయకులు డాక్టర్ ఆడెపు కుమారస్వామి, బూత్ కన్వీనర్ శ్రీనివాస్, వెంకన్న, లింగం, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పెట్రోల్ ధరల పెంపుతో ప్రజలపై భారం - వెంటనే తగ్గించాలి

**- సిపిఐ ఎం ఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



విజేత, జయశంకర్ భూపాలపల్లి : పెట్రోల్ ధరలు మరోసారి పెరగడంతో సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఆటో–క్యాబ్ డ్రైవర్లపై తీవ్ర భారం పడుతోందని పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి.. వ్యవసాయ పనులకు ట్రాక్టర్, పంప్‌సెట్, వాహనాలకు ఇంధనం తప్పనిసరి. ధరల పెంపు రైతుల ఉత్పత్తి వ్యయాన్ని మరింత పెంచుతోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న మధ్యతరగతి ప్రజలపై ఇది అదనపు భారంగా మారిందని మారపల్లి మల్లేష్ అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న అదనపు సెస్, పన్నులను తగ్గించి ధరలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలి.ప్రజల జీవన వ్యయం పెంచే ఇటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



విజేత, పర్వతగిరి : మండలంలోని కల్లెడ గ్రామ శివారు ముంజాల కుంట తండా వద్ద గల మామిడి తోటలో పనిచేయడానికి వచ్చి విద్యుత్ షాక్ కు గురై మరణించిన బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని, అందుకు బాధ్యులైన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పర్వతగిరి మండల ఇన్ చార్జి గారె జయరాజ్, జేరిపోతుల వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు నేషనల్ హ్యూమన్ రైట్స్ పర్వతగిరి మండల కమిటీ తరపున తహసీల్దార్ టి. వెంకటస్వామికి మెమోరాండం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మైనర్లను పనికి తీసుకువచ్చిన సదరు వ్యక్తి పై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి నిర్లక్ష్యం వల్లనే బాలుడు మరణించాడని అన్నారు. ఈ సంఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. ఇందులో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కూడా ఉందని వారు కూడా శాఖ పరంగా బాధ్యత వహించాలని తెలిపారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రమాదకరమైన లైన్ లను గుర్తించి వాటిని తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. మరణించిన బాలుడి కుటుంబానికి నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ప్రమాదకరమైన పనులకు మైనర్లను తీసుకొచ్చే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

# ఆదివాసి యువత మేలుకో

**-న్యాయ కళాశాల ఏర్పాటుకు ఉద్యమించాలి**




- **తెలంగాణలో నిరుద్యోగులుగా మిగులుతున్న ఆదివాసి యువత...**
- **భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే తెల్లం మౌనం వీడాలి**
- **జి.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షులు పూ ణెం ప్రతాప్**

విజేత, వెంకటాపురం, నూగురు : ఆదివాసి చట్టాలు ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తిగా అమలు కావాలంటే భద్రాచలం కేంద్రంగా నాయకళాశాల ఏర్పాటు కోసం ఆదివాసి యువత మేలుకోవాలని, గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు.శనివారం వెంకటాపురం మండల శాంతినగర్ గ్రామంలో జరిగిన జీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆదివాసి యువతీ,యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని,ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదివాసులపై ఎలాంటి శ్రద్ధ లేదని వారిని కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారు,తప్ప వారి విద్య రంగం అభివృద్ధికి ఎలాంటి దోహదపడట్లేదని ఆయన ఎద్దేవా చేశారు.భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని న్యాయపోరాటాలు చేస్తుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఏండ్ల తరబడి గొండ్వానా సంక్షేమ పరిషత్ పోరాడుతుంటే,భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం ఎందుకు మౌనం పాటిస్తున్నారని,అసెంబ్లీలో ఎందుకు ప్రస్తావించడం లేదు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఆదివాసీల భూ సమస్యల కోసం నిరంతర ఉద్యమాలు చేస్తున్నప్పటికీ,రాజకీయ పార్టీలు మాత్రం ఆదివాసి చట్టాలను బొంద పెడుతూన్నారని, ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పార్టీలను భూస్థాపితం చేసే రోజు వస్తుందని హెచ్చరించారు. న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఆదివాసి ఎమ్మెల్యేలంతా కలిసిగట్టుగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం,ఆదివాసి యువత విద్యా రంగంలో ముందుకు రావాలంటే భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయకాశాల ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పద్దాం సుధాకర్,కారం రాజబాబు,యువత ప్రభాకర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు పై హర్షం..







విజేత, కమలాపూర్ : తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి సరి అయిన రీతిలో గౌరవం దక్కేటట్లు ఉద్యమకారులకు పెన్షన్, ఇళ్ల స్థలాలు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన దానికి కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ గా కే కేశవరావు, సభ్యులుగా పొన్నం ప్రభాకర్ గౌడ్ కోదండ రాం రెడ్డి అద్దంకి దయాకర్ శోభన్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యొక్క నిబద్ధతను అంకిత భావాన్ని తెలియజేస్తుంది. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి లాంటి ఎందరో ఉద్యమకారులు ప్రాణాలు అర్పించితే, తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పర్యాయాలు పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను ఎంత మాత్రం పట్టించుకోకుండా ఉద్యమకారుల గుర్తింపును తుంగలో తొక్కినారు. కారణం క్రెడిట్ అంతా కల్వకుంట్ల కుటుంబానికి దక్కాలనే కుట్ర.ఎందరో అమరుల బలిదానాలను మెట్లుగా ఏర్పరచుకొని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఉద్యమకారులకు తీరని నమ్మకద్రోహం చేసినాడు. తెలంగాణ సాధన కోసం పోరాటం చేసింది బహుజన వర్గాలైతే, ఉద్యమకారులు చేసిన ఉద్యమాన్ని చూసి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే, ఉద్యమం పేరుతో డ్రామాలు చేసిన కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి సర్వం బాగుపడి తెలంగాణ ఖజానాను అస్థిరపరిచింది. శ్రీకాంతాచారి తల్లికి కూడా ఎక్కడ ఏ పదవి రాకుండా తొక్కిపెట్టి అవమానించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి ఉద్యమకారుల పట్ల గౌరవాన్ని చాటుకోనైనది. ఇచ్చిన మాట ప్రకారం నేడు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు చేసి, ఉద్యమకారులను ఏ స్థాయిలో గౌరవించాలనే దానిపై ప్రణాళిక రూపకల్పన కాబోతోంది. ఈ కమిటీ ఏర్పాటు పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ కృతజ్ఞతలు.



విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై నిఘ

**- కమిషనరేట్ పరిధిలో భద్రత కట్టుదిట్టం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

విజేత, కరీంనగర్ : బ్యాంకులు జువెలరీ షాప్ లో యాజమాన్యాలకు కీలక రక్షణ సూచనలు జారీ 24 గంటల పెట్రోలింగ్ విస్తృత నాక బందీలతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం అనుమానాస్పద సమాచారాన్ని వెంటనే డయల్ 100 లేదా 112 కు తెలియజేయాలని విజ్ఞప్తి కరీంనగర్ ఇటీవల కాలంలో అంతర్ రాష్ట్ర సాయుధ ముఠాలు బ్యాంకులు జువెలరీ షాపులు ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అత్యంత కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్య చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు ఇటీవల పి ఎం జె జ్యువెలర్స్ లో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకొని కమిషనరేట్ పరిధిలోని అన్ని వ్యాపార ఆర్థిక సంస్థల యాజమాన్యాలు సెక్యూరిటీ ఏజెన్సీలు కింది రక్షణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు సంస్థల ప్రవేశ నిష్క్రమణ మార్గాలు క్యాష్ కౌంటర్లు లాకర్ రూమ్ లో కవర్ అయ్యేలా హై రిజల్యూషన్ నైట్ విజన్ సీసీటీవీ కెమెరాలను నిరంతర విద్యుత్ బ్యాకప్ తో ఏర్పాటు చేసుకోవాలని వాటి ఫుటేజ్ ని కనీసం 90 రోజుల పాటు భద్రపరచాలని సూచించారు సమీప పోలీస్ స్టేషన్ కంట్రోల్ రూమ్ లకు అనుసంధానించబడిన బర్గర్ అలారాలో పానిక్ బటన్లను అమర్చడంతో పాటు గుర్తింపు పొందిన శిక్షణ కలిగిన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని స్పష్టం చేశారు అలాగే





లోపల ప్రాంగణంలోకి అనవసరమైన వ్యక్తులు రాకపోకలను నియంత్రించాలని నగదు లేదా బంగారం రవాణా సమయాల్లో తీవ్ర గోప్యత పాటించాలని సంస్థల్లో పనిచేసే రెగ్యులర్ తాత్కాలిక సిబ్బందికి పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలని ఆదేశించారు హెల్మెట్ ధరించి అనవసరంగా లోపలికి వచ్చే వారిపట్ల పరిసరాల్లో రెక్కి నిర్వహిస్తున్నట్లు అనుమానం వచ్చే వారి పట్ల యాజమాన్యాలు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో సాయుధ నేరగాలను నేరుగా ఎదుర్కొని ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా కస్టమర్ల భద్రతకు ప్రాధాన్యతను ఇస్తూ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు మరోవైపు అంతర్రాష్ట్ర ముఠాల కదలికలను అణచివేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన నిఘా చర్యలు చేపట్టినట్లు సిపి వివరించారు వాణిజ్య సముదాయాలు బ్యాంకులు ఏటీఎం పరిసరాల్లో బ్లూ కోర్స్ పెట్రోలింగ్ వాహనాల ద్వారా 24 గంటల నిరంతర పెట్రోలింగ్ ముమ్మరం చేశామన్నారు నగర ప్రవేశ నిష్క్రమణ మార్గాలు జాతీయ రహదారులపై ఆకస్మిక నాకబండిలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అంతర్ రాష్ట్ర ముఠాలు కొనుగోలు చేసే వారిపై నిఘా ఉంచేందుకు స్పెషల్ బ్రాంచ్ టాస్క్ ఫోర్స్ లోకల్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారని పొరుగు జిల్లాలో ఇతర రాష్ట్రాల పోలీస్ ఏజెన్సీ లతో నిరంతరం సమాచారాన్ని పంచుకున్నట్లు పేర్కొన్నారు నగరంలోని లాడ్జిలు హోటల్లు అద్దె ఇల్లు మరియు కొత్తగా వలస వచ్చిన అనుమానస్పద వ్యక్తుల వివరాలను సేకరించి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ ఉన్నామని పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక సాంకేతికనిగా ఉంచామని తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల ఆస్తుల రక్షణకు కరీంనగర్ పోలీస్ యంత్రాంగం పూర్తి అంకిత భావంతో పనిచేస్తుందని సిపి స్పష్టం చేశారు

# ఆల్ ఇండియా పోలీస్ క్రీడా పోటీల్లో కరీంనగర్ ఏఎస్సై 'పల్లి ఉమారాణి' కి కాంస్య పతకం - సీపీ గౌష్ ఆలం అభినందనలు

విజేత, కరీంనగర్ : ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఘనంగా నిర్వహించిన అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల్లో (ఆల్ ఇండియా పోలీసు డ్యూటీ మీట్) కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీసీఎస్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఉమెన్ ఏఎస్సై (వాసి ) పల్లి ఉమారాణి అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారు. లక్నోలో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీలలో, ఉమారాణి టేబుల్ టెన్నిస్ ఉమెన్ డబుల్స్ 50 ఏళ్ళ వయసు విభాగంలో (50+ ఉమెన్స్ డబల్స్ ) తెలంగాణ పోలీస్ శాఖ తరపున ప్రాతినిధ్యం వహించి, కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్ర పోలీస్ శాఖకు ఆమె మంచి పేరు తీసుకువచ్చారు.పోటీలు ముగించు






కొని నగరానికి చేరుకున్న ఏఎస్సై పల్లి ఉమారాణి శనివారంనాడు కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ సి పి గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె సాధించిన కాంస్య పతకాన్ని, సర్టిఫికేట్‌ను సీపీకి చూపించారు.ఉమారాణి ప్రతిభను సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. 50 ఏళ్ల వయసులోనూ విధి నిర్వహణతో పాటు క్రీడల్లో ఈ స్థాయి ప్రతిభ కనబరచడం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని సీపీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొని ఉమారాణికి అభినందనలు తెలిపారు.

# నాలుగు బృందాలతో వెతుకులాట

విజేత, కరీంనగర్ : డిల్లీ కరీంనగర్ హైదరాబాద్ లో విస్తృతంగా గాలింపు.బండి భగీరథ్ తండ్రి సంజయ్ నివాసంలో సోదాలు.కరీంనగర్ లోని భగీరథ్ మేనమామ వంశీకృష్ణ నివాసం సహా ఇతర బంధువుల ఇంట్లో సోదాలు జరుపుతున్నట్లు సమాచారం..మరోవైపు డిల్లీలో బీజేపీ నేతల రక్షణలో ఉన్నట్లు కూడా సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి గాలింపు చేస్తున్న తెలంగాణ పోలీసులు..ఇదిలా ఉంటే పోక్సో కేసు నమోదు చేసిన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు.. అయితే అతను ఇప్పటికే పోలీసుల అదుపులో ఉన్నట్లు కూడా ప్రచారం సాగుతోంది.ఈరోజు సాయంత్రం వరకు మేడ్చల్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించవచ్చనే ప్రచారం సాగుతోంది..ఒకవైపు లుక్ ఔట్ నోటీస్.. మరోవైపు లొంగిపోనున్నాడనే సమాచారంతో కొంత అయోమయం నెలకొంది.



# కారు ఇందనం కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, మరొకరికి గాయాలు

విజేత, ఇబ్రహీంపట్నం : కారు ఇందనం కోసమని వెళ్లి.. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన అదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అదిబట్ల ఎస్ఐ నోయల్ రాజ్ కథనం ప్రకారం.. గుర్రం జగదీశ్వర్ రెడ్డి అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున బొంగుళూరు నుంచి తుర్కయాంజల్ వైపు తన స్విఫ్ట్ కారులో వెళ్తుండగా మార్గమధ్యలో కారులో ఇంధనం అయిపోయింది. కాగా అదే సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పంగా దీక్షిత్ రెడ్డిని ఇందనం కోసం లిఫ్ట్ అడిగాడు. ఇద్దరూ కలిసి హస్తినాపురంలోని ఓ పెట్రోల్ బంకుకు వెళ్లగా అది మూసి ఉండటంతో తిరిగి బొంగుళూరు వైపు బయలుదేరారు. ఈ క్రమంలో మన్నెగూడ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపానికి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న జగదీశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో గుర్రం జగదీశ్వర్ రెడ్డి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న దీక్షిత్ రెడ్డికి స్వల్ప గాయాలవడంతో వనస్థలిపురంలోని సాగర్ కాంప్లెక్స్ లోని బృంగి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ




విజేత చొప్పదండి: చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీని మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన, ఒక్క రోజులోనే ఈ దోమ కాటు వలన డెంగు వ్యాధి సోకుతోందని, దోమలు పుట్టకుండా దోమల కుట్ట కుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని,ఈ డేంగి ముప్పును అరికట్టాలని, అవగాహన జాగ్రత్తలతోనే సాధ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకీర్తన వైద్యాధికారులు,డాక్టర్ సురేందర్,డాక్టర్ రమణారావు,వెంకటస్వామి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, శ్రీదేవి పర్యవేక్షకురాలు (స్త్రీ)జాకీర్ హుస్సేన్ (మగ) పర్యవేక్షకులు ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- 25 మే వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ - ప్రిన్సిపల్ సుధాకర్**

విజేత,చొప్పదండి: చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బీపీసీ, సీఈసీ గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు https://tgms.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా 25 మే 2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చును అని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను 27 మే 2026న స్కూల్ నోటీసు బోర్డులో ప్రదర్శిస్తా మన్నారు.




ధృవపత్రాల పరిశీలన:

ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన, అడ్మిషన్ల ప్రక్రియ 28 మే నుండి 30 మే 2026 వరకు జరుగుతుంది అని ఎంపిక ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల్లో వచ్చిన మెరిట్ మార్కులు, రాష్ట్ర రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తామని ప్రిన్సిపల్ స్పష్టం చేశారు.ఇంటర్ ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు చివరి తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలీ అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయలని వినతి**

విజేత,చొప్పదండి: చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రైతులు పండించిన ధాన్యం, మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్ కౌన్సిల్ సభ్యులు తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.రైతులు పండించిన ధాన్యం, మక్కల కొనుగోళ్లు, రవాణా నిమిత్తం అవసరమగు లారీలు, ట్రాక్టర్లు, బార్దాన్ సంచుల కొరత లేకుండా ధాన్యం, మక్కల కొనుగోళ్లు వేగవంతంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ ఒలుగుత్తుల సురేష్, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్‌రెడ్డి,10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్,కొట్టే అశోక్,కొత్త గంగారెడ్డి,ముద్దం తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత, పాలకవర్గ సభ్యులు

# పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై వినూత్నంగా నిరసన

విజేత, కరీంనగర్ : శంకరపట్నం మండల కేంద్రంలో సిపిఐ నాయకులు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు ఈ నిరసనలో భాగంగా ట్రాలీకి తాడు కట్టి లాగుతూ వినూత్నంగా నిరసన తెలిపారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ధరల పెంపుతో సామాన్య ప్రజానీకంపై పెనుబారం పడుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు



విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం



పినపాక, విజేత : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గొడిశాల రామనాథం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను జూబ్లీహిల్స్ మంత్రి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, పార్టీ బలోపేతం, స్థానిక సమస్యలపై చర్చించినట్లు సమాచారం. అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, పార్టీ నాయకులు ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించినట్లు తెలిసింది.

## పినపాకలో 18న "ఫిట్ & యాక్టివ్ తెలంగాణ" 2కె రన్ : ఎంపీడీవో సంకీర్త్



పినపాక, విజేత : తెలంగాణ ప్రభుత్వ "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా స్పోర్ట్స్ అథా రిటీ ఆధ్వర్యంలో పినపాక మండల కేంద్రంలో ఈ నెల 18న ఉదయం 6 గంటలకు భారీ 2కే రన్ మరియు ఫిజికల్ లిటరసీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో సంకీర్త్ తెలిపారు .ఫిట్ & యాక్టివ్ తెలంగాణ, మారథాన్ & ఫిజికల్ లిటరసీ థీమ్‌తో జరిగే ఈ కార్యక్రమం పినపాక ఎంపీడీఓ కార్యాలయం నుండి ఎడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వరకు కొనసాగుతుందన్నారు.యువతలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, వ్యాయామం, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో భాగంగా 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ రన్‌లో యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పినపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంకీర్త్ కోరారు.

## అర్హులైన 141 పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుంది - దేప భాస్కర్ రెడ్డి



విజేత మహేశ్వరం : తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన మంకల్ వన్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో మంకల్ వన్ పరిధిలో వీరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి, ప్రభుత్వ వైఫల్యం వల్ల హైకోర్టులో కేసు ఉండటం వల్ల వీరు ఇళ్లలోకి ప్రవేశించలేకపోయారు,ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 2025లో కోర్టు తుది తీర్పు వెలువరించింది. అనంతరం అధికారులు చేపట్టిన రీ–ఎంక్వైరీలో మొత్తం లబ్ధిదారుల నుండి అర్హులైన 141 మందిని గుర్తించి జిల్లా కలెక్టర్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ కి నివేదికలు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు,గత ప్రభుత్వంలో అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇళ్ల కేటాయింపులో ఆలస్యం జరుగుతోందని, లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు,లబ్ధిదారుల సమస్యను సావధానంగా విన్న దేప భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు, అర్హులైన 141 మంది పేద కుటుంబాలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని, భరోసా ఇచ్చారు,ఈ విషయాన్ని వెంటనే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి, అలాగే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే లబ్ధిదారులందరికీ గృహప్రవేశం కల్పించేలా పూర్తి బాధ్యత తీసుకుంటానని ఆయన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో మంకల్ వన్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## బీటీపీఎస్ బూడిదతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు : మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య



పినపాక, విజేత : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక–మణుగూరు మండలాల మధ్య నిర్మించిన బీటీపీఎస్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిద కారణంగా పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆగ్రహం వ్యక్తం చేశారు. పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీటీపీఎస్ ప్లాంట్‌ను కాలం చెల్లిన పాత పద్ధతుల్లో నిర్వహించడం వల్ల వాతావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతోందన్నారు. ప్లాంట్ నుంచి వచ్చే బూడిద గ్రామాలపై కురుస్తుండటంతో ప్రజలు శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు.చెరువులు, కాలువలు బూడిదతో నిండిపోవడంతో ఆ నీరు వ్యవసాయానికి పనికిరాకుండా పోతోందని, దీనివల్ల రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని, రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ బీటీపీఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీటీపీఎస్ నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులను స్థానిక గ్రామాల అభివృద్ధికి వినియోగించడం లేదని, కనీసం రోడ్ల వెంట మొక్కలు నాటడం, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టడం వంటి పనులు కూడా చేయడం లేదని విమర్శించారు.బీటీపీఎస్ ప్లాంట్ కారణంగా ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని, వాతావరణంలో తేమ శాతం తగ్గిపోతుందని అన్నారు. కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని అన్నారు .ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే గ్రామాల వారీగా కొత్త కమిటీలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కాలుష్య నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్లాంట్‌ను మూసివేయాలని ఆయన అన్నారు. సమావేశంలో స్థానిక గ్రామస్తులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ సైనికులు భాస్కర్ రెడ్డి, మనిధర్, కుందూరు, మురళి, అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సత్తుపల్లి కాంగ్రెస్ నిరసన ర్యాలీ



విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా మరియు ర్యాలీ నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమై బాలాజీ థియేటర్ మీదుగా బస్టాండ్ రింగ్ సెంటర్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, నియోజకవర్గ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు సందీప్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, చల్లగుళ్ల కృష్ణయ్యతో పాటు ఎస్సీ, బీసీ,ఎస్టీ సెల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు మరియు ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు

- 60 లక్షల వ్యయంతో 12 సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి
- గత 20 ఏళ్లుగా సరైన సౌకర్యం లేని గ్రామానికి తీరిన కష్టం
- సత్యంపేట గ్రామస్థుల్లో వెల్లివిరిసిన ఆనందం..
- ఎమ్మెల్యే దంపతులకు గ్రామస్థుల నిరాజనాలు, కృతజ్ఞతలు

విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి పంచాయతీ పరిధిలోని సత్యంపేట గ్రామ అభివృద్ధికి ఇచ్చిన హామీని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు నిలబెట్టుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గ్రామంలో అభివృద్ధి లేకపోవడంతో, గత 20 ఏళ్లుగా సరైన సదుపాయాలు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు ఎన్నికలను బహిష్కరిస్తామని ప్రకటించారు. ఈ విషయం తెలుసుకున్న మట్టా రాగమయి, మట్టా దయానంద్ దంపతులు గ్రామాన్ని సందర్శించి, సత్యంపేట అభివృద్ధి బాధ్యత తమదేనని ప్రజలకు హామీ ఇచ్చారు.తరువాత ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ఇప్పటివరకు రూ.60 లక్షల వ్యయంతో 12 సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కార్యరూపంలో చూపిస్తూ గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ మట్టా



దయానంద్ దంపతులను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## వర్షానికి చెరువుల మారిన తుమ్మలూరు రహదారి

- వెంచర్ కారణంగా నిలిచిపోతున్న వర్షపునీరు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- వర్షపు నీరు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి
- వర్షపు నీరు పోయే కుంటలో వెంచర్ నిర్మాణం చేస్తే ఇలాగే ఉంటుంది
- భవిష్యత్తులో భారీ వర్షాలు పడితే వెంచర్ల నిర్మించిన ఇండ్ల పరిస్థితి ఏంటి...?
- అక్కడ పొట్టి కుంట పెట్టుకొని వెంచర్ కి అనుమతులు ఎలా ఇచ్చారు



విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో చిన్న పాటి వర్షం పడితేనే రోడ్డు చెరువు లాగా మారుతుంది, దీనికి ప్రధాన కారణం భారీగా వర్షం పడినప్పుడు పక్కనే ఉన్న పొట్టి కుంట లోకి వర్షపు నీరు వెళ్ళేది కానీ ఇప్పుడు అక్కడ వెంచర్ చేయడం వల్ల చెప్పు నీరు వెళ్లకుండా రోడ్డుపైన చెరువు లాగా మారింది. అధికారులు వెంచర్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలి వెంచర్నిర్వహకులు వర్షపు నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడితే రోడ్డుతో పాటు వెంచర్ పూర్తిగా మునిగి పోతుంది వెంచర్ నిర్మాణానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే వర్షపు నీరు పోయే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.మహేశ్వరం మండల కేంద్రంలోని నుండి తుమ్మలూరు గ్రామానికి వెళ్లాలంటే ఒకటే మార్గం వర్షం పడితే చాలు రహదారి చెరువుల మారుతుంది మహేశ్వరంలో పోట్టి కుంటలో వెచ్చేర్ చేసి ప్లాట్లు చేయడంతో అందులో ఉన్నటువంటి కాల్వ ద్వారా వచ్చే నీళ్లు ఎటు పోలేక అక్కడ ఉన్న కల్వర్టు లో కి వర్షం నీరు పోవడానికి దారి లేక రోడ్డుపై నిలిచి చెరువుల తలపిస్తుంది తుమ్మలూరు గ్రామానికి వాహనదారులు రాకపోకల కొనసాగించాలంటే ఇబ్బందిగా మారింది ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు గాని వెంచర్ లో ఉన్న కాలువను క్లియర్ చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ నీరు నిలవడంతో మహేశ్వరంలో ఉన్నటువంటి రెండవ వార్డు చెరువుల తలపిస్తుంది అధికారులు తక్షణమే చర్య తీసుకుని ఈ యొక్క సమస్య ను పరిష్కరించాలి కోరుకుంటున్నారు,



విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# హోటల్ టీ4యు ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "టీ 4 యు" హోటల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.పట్టణంలోని కొత్త రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట, జాతీయ రహదారి ఎన్ హెచ్-65 పక్కన హోటల్‌ను ఏర్పాటు చేశారు.అబ్దుల్ రజాక్ కుటుంబ సభ్యులు ఆధునిక సౌకర్యాలతో హోటల్‌ను ప్రారంభించారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.పులిమామిడి రాజు రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను అధికారికంగా ప్రారంభించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.స్థానిక ప్రజలకు రుచికరమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంఅభినందనీయమని పులిమామిడి రాజు పేర్కొన్నారు.వ్యాపార రంగంలో యువకులు ముందుకు రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు,



అభిమానులు, కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు."టీ 4 యు" హోటల్ ప్రారంభోత్సవం సదాశివపేటలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో ఎండి ఫయాజ్, ఎండి నిసార్, అబ్దుల్ రజాక్, ఎండి అబ్దుల్, మోయిన్, ఎండి.ఇంతియాజ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సాగరమైన చిట్కుల్...

- **వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం**
- **లోక కళ్యాణార్థం నీలం కవిత మధు దంపతుల సంకల్పం**
- **అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా సాగిన వేడుక**
- **భారీగా తరలివచ్చిన భక్తజనం, పాల్గొన్న ప్రముఖులు**
- **గోవింద నామస్మరణతో మారుమోగిన పరిసరాలు..**



విజేత, పటాన్చెరువు : ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా, భక్తుల జయజయధ్వానాల మధ్య ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయం ఒక మినీ తిరుపతిని తలపించింది. శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఫసల్వాది జ్యోతిర్వస్తు పీఠం మహేశ్వర సిద్ధాంతి శర్మ, భూపతి స్వామి గార్ల ఆశీస్సులతో సిరిసిల్ల బీటుకూరి నవీన్ ఆచార్య గారి పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అత్యంత వైభవంగా జరిగింది. లోక కళ్యాణార్థం, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో నిర్వహించిన ఈ వేడుకకు భక్తజనం పోటెత్తింది.కళ్యాణ మహోత్సవం కోసం చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో సర్వాంగ సుందరంగా భారీ వేదికను తీర్చిదిద్దారు. సిరిసిల్ల నుండి విచ్చేసిన పండిత బృందం ఈ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుండే మంగళ వాయిద్యాలు, వేద పఠనాలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీనివాసుడు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, విశేష ఆభరణాలతో అలంకరించి వేదికపైకి తీసుకురావడంతో భక్తుల గోవింద నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగిపోయింది.నీలం కవిత నీలం మధు దంపతులు సంప్రదాయబద్ధంగా పీఠంపై కూర్చుని కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన ఈ వేడుకలో పుణ్యాహవాచనం, విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ వంటి ఘట్టాలను అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ గావించి, ప్రవరను చదివి వినిపించారు. జీలకర్ర బెల్లం ఉంచే సమయానికి భక్తుల హర్షధ్వానాల మధ్య ఆధ్యాత్మిక ఉద్వేగం నెలకొంది. లోక రక్షకుడైన శ్రీనివాసుడు అమ్మవార్ల మెడలో మాంగల్య ధారణ గావించిన ఘట్టం భక్తుల కళ్లకు కట్టినట్లుగా సాగింది. నీలం కవిత మధు దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. "శ్రీవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ కళ్యాణాన్ని నిర్వహించామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న మాకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో మానసిక తృప్తిని ఇచ్చిందని వివరించారు. ఎన్నికలలో గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల చెంత ఉండి సేవలందిస్తామని వారు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ వేడుకను వీక్షించేందుకు చిట్కుల్‌తో పాటు పటాన్‌చెరు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ముత్తంగి తో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.అంతకు ముందు నీలం కవిత మధు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో ప్రత్యేక పూజలు, యజ్ఞాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీజీఐఐసీ చైర్మన్, డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మహిళా కమిషన్ మెంబెర్ శశికళ యాదవ రెడ్డి, సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పటాన్చెరు ఏఎంసీ చైర్మన్ శివానందం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కమీషనర్, కౌన్సిలర్లు, పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, ఐ న్ టి యూ సి జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, గార్లు విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తజనానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వామివారి లడ్డుప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, కాంగ్రెస్ మండల,బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

# అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి

- **అమెరికన్ సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలు తాకట్టుపెట్టిన మోడీ**
- **అంబానీ, అదానీల కోసమే ప్రజలపై బారాలు**
- **పెంచిన పెట్రోల్ డీజీల్ ధరలు తగ్గించాలి**
- **ప్రజా సమస్యలపై పోరాటం చేసేది ఎర్ర జెండానే**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్**
- **సంగారెడ్డిలో ప్రారంభమైన సీపీఎం జిల్లా స్థాయి క్లాసులు**



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : ప్రపంచ దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాద దాడి పెరుగుతుందని, అమెరికా సామ్రాజ్య వాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ విమర్శించారు . ఈరోజు సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్ లో సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ తరగతుల ప్రారంభ సూచికంగా సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పార్టీ జెండా విష్కరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. దేశ సంపదనను అంబానీ అదానీలకు ఇస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై మాత్రం భారాలు మోపుతున్నారని విమర్శించారు.పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెట్టిందని అన్నారు. అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలతో దేశానికి జరిగే ప్రయోజనం ఏమీ లేదన్నారు. పైగా ఆ ఒప్పందాల ప్రభావం దేశంలోని కార్మికులు, రైతులపై తీవ్రంగా ఉంటుందని తెలిపారు. అమెరికాతో చేసుకుంటున్న ట్రేడ్ ఒప్పందాల వివరాలను ఇప్పటివరకు పార్లమెంట్‌కు గానీ, దేశ ప్రజలకు గానీ తెలియజేయలేదని విమర్శించారు. ఈ చర్య దేశీయ పరిశ్రమలు, ఉపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల జీవనోపాధిపై దాడి జరుగుతుందని అన్నారు. ఈ ఒప్పందాలపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడం దేశాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హాని అని పేర్కొన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య వైశమ్యాలను పెంచి పోషిస్తుందని, మతాల మధ్య అగ్గి రాజేస్తూ వాటి మధ్యలో కూర్చొని చలికాచుకుంటుందన్నారు. దేశంలో లౌకికవాదాన్ని మంట కలుపుతూ మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను దారిమల్లిస్తూ నియంతలాగా దేశాన్ని మోడీ పరిపాలిస్తున్నారని వాపోయారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ భారతదేశ సంస్థలన్నింటినీ వారికి తాకట్టు పెడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తుందన్నారు. అమెరికా అధ్యక్షులు మన దేశ అంతర్గత విషయాల్లో పెత్తనం చేస్తూ ఉంటే నోరు ఎత్తడం చేతకాని ప్రభుత్వమని చెప్పారు. మోడీ ఓ పక్క మతోన్మాదాన్ని మరోపక్క కార్పొరేట్ వ్యక్తులను అడ్డుపెట్టుకొని దేశంలో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. దేశంలోని పార్లమెంట్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా తనకు అనుకూలమైన బిల్లులు పాస్ చేయించుకొని నియంతల పాలన సాగిస్తున్నదని అన్నారు. ధరల పెంపు తప్పా ప్రజా సంక్షేమ చర్యలేవి మోడీ తీసుకురాదన్నారు. బిజెపి విధానాలను వ్యతిరేకించడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఎర్ర జెండా ఆధ్వర్యానా ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఉపాధి హామీ చట్టాన్ని నేరుగార్చారని పేద కూలీల పొట్ట కొడుతున్నారని కూలీలను మభ్యపెట్టి రాముని పేరుతో భజన చేస్తున్నారని ఈ విషయంలో కాంగ్రెస్ సరైన తీరులో స్పందించకపోవడం శోచనీయమన్నారు. రైతాంగానికి ఉచిత విద్యుత్ను గృహాలకు పేదలకు దళిత గిరిజనులకు ఉచిత విద్యుత్ను రద్దు చేసేందుకే విద్యుత్ సవరణ బిల్లు తీసుకొచ్చారని ఇది రైతాంగం మనుగడకు ముప్పని అన్నారు. అను విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటుపరం చేసి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టేందుకే శాంతి బిల్లు తెచ్చారని ఇది ప్రమాదకరమైన ది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మాణిక్, సాయిలు, నర్సింలు, నాయకులు నాగేశ్వర్ రావు, యాదగిరి, కృష్ణ, విద్యా సాగర్, పాండు రంగారెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

# శని అమావాస్య సందర్భంగా శ్రీశ్రీశ్రీ సప్తపురి శనిఘాట్ దేవస్థానమును సందర్శించిన పులిమామిడి రాజు



విజేత, సంగారెడ్డి ప్రతినిధి ఏడాకులపల్లి గ్రామంలో అమావాస్య సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు శ్రీ శ్రీ శ్రీ సప్తపురి శనిఘాట్ దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శనిఅమావాస్య పర్వదినం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది.భక్తులతో కలిసి పులిమామిడి రాజు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వారి మిత్రులు నర్సింలు గోల్డుస్మిత్, బగిలి విష్ణు, భక్తులు పాల్గొన్నారు.ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది.అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# ఎంఆర్ఎఫ్ కార్మిక పోరాట సమితి (కేపిఎస్) 11 వ వార్షికోత్సవం



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : ఈ వార్షికోత్సవ కార్యక్రమం వన దుర్గభవాని మాత దేవాలయం ఏడుపాయలు లో కే పి ఎస్అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఆర్ ఎఫ్ మెదక్ ప్లాంట్ కార్మిక మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సమావేశానికి సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మరియు పట్టణ రాజకీయ నాయకులు జిల్లా జేఏసీనాయకులు సత్తయ్య యాదవ్ మరియు యూనియన్ నాయకులు మల్లేశం నారాయణ విష్ణువర్ధన్ రెడ్డి కృష్ణ విఠల్ శ్రీనివాస్ రాజ్ కిరణ్ వెంకట్రావు వీరన్న సత్యనారాయణ రెడ్డి జైపాల్ నర్సింలు రాచయ్యా స్వామి ఎండి, నజీర్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో కే పి ఎస్ యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ 11వ వార్షికోత్సానికి వచ్చిన కార్మికులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మీ అందరి సహకారంతో ఈ 11 సంవత్సరాల లో రెండుసార్లు యూనియన్ను గెలిపించడం జరిగింది. ఇకముందు కూడా యూనియన్ను ప్రోత్సహించాలని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కార్మికుని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని చెప్పటం జరిగింది. అధిక సంఖ్యలో పాల్గొన్న కార్మికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం జరిగింది

# జాతీయ డెంగ్యూ దినోత్సవం



విజేత, పెద్దశంకరంపేట్ : జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా, 'ఐక్యమవ్వండి, చర్య తీసుకోండి, నిర్మూలించండి' అనే నినాదంతో పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక ర్యాలీ నిర్వహించబడింది.ర్యాలీ సందర్భంగా, డెంగ్యూ నివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటించడం, దోమల సంతానోత్పత్తిని నివారించడం, నిలిచి ఉన్న నీటిని నిల్వ చేయకుండా ఉండటం మరియు వాహక-జనిత వ్యాధులను నియంత్రించడానికి వ్యక్తిగత రక్షణ చర్యలు తీసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, పేట సర్పంచ్, ఎపిఎం ఐకెపి, ఐసిఎస్ సూపర్‌వైజర్లు,ఎడబ్ల్యుటిఎస్, ఎఎన్ఎంఎస్, ఆశా వర్కర్ లు మరియు స్థానిక నాయకులు, కమ్యూనిటీ సభ్యులు ర్యాలీలో తదితరులు పాల్గొన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

# కాంగ్రెస్ ను పక్కనపెట్టి బిఆర్ఎస్ నేతలతో కార్యక్రమం




విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ శాఖ బోర్డు సభ్యురాలు వేముల లక్ష్మీ దశరథ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ప్రతి విషయంలో బీఆర్ఎస్ నాయకులతో చేతులు కలిపి పార్టీని దిగజారుస్తున్నారని అన్నారు. దీనికి నిదర్శనంగా నిన్న జరిగిన శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ శాఖ బోర్డు చైర్మన్ ప్రమాణస్వీకారంలో మొత్తం బిఆర్ఎస్ నాయకులతో ఉన్నారని, కాంగ్రెస్ కార్యకర్త కూడా లేరని, ట్రస్ట్ బోర్డు సభ్యురాలైన తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రమాణ స్వీకారం లో పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కందుకూరి బిక్షపతి, నారా బిక్షపతి పాల్గొన్నారు

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో నర్సప్ప దంపతులకు సన్మానం

- మార్కండేయ స్వామి జీవిత చరిత్ర ప్రచారం అమోఘం
- 20 సంవత్సరాలనుండి దేశవ్యాప్త పర్యాటన అభినందనీయం
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



విజేత గజ్వేల్ : మార్కండేయ స్వామి జీవిత చరిత్రను దేశవ్యాప్తంగా గత 20 సంవత్సరాలనుండి ప్రచారాన్ని నిర్వహిస్తూ శనివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చేరుకున్న శుభ సందర్భంగా చిలుక నర్సప్ప గురుస్వామి దంపతులను సీతా రాముల చిత్రపటాన్ని అందించి ఘనంగా సన్మానించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భగవంతుని సేవే మహా భాగ్యంగా భావించిన చిలుక నర్సప్ప గురుస్వామి సేవలు అమోఘం అని కొనియాడారు. మార్కండేయ స్వామి జీవిత చరిత్రను ప్రాణంగా భావించి ఎన్ని కష్టాలు వచ్చిన ఎన్ని ఆటంకాలు వచ్చిన కూడా చలించకుండా స్వామి సేవకు మించింది మరొకటి లేదని గత 20 సంవత్సరాలనుండి దేశవ్యాప్తంగా మార్కండేయ జీవిత చరిత్రను తెలియజేయడం అభినందనీయం అన్నారు. మార్కండేయ స్వామి మాలాధారణ నేడు లక్షల మంది స్వీకరిస్తున్నారంటే దానికి మూల కారకులు చిలుక నర్సప్ప గురుస్వామే అన్నారు.చిలుక నర్సప్ప కరీంనగర్ జిల్లా దేవుళ్ళపూరి గ్రామానికి చెందిన భక్తుడు.

# అమావాస్య సందర్భంగా శ్రీ బగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు.!

**వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బా స్వరూప రాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు!!**



విజేత, శివంపేట: శివంపేట మండల కేంద్రంలో నిర్మిత మైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం భారతదేశ నలు మూలల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి శ్రీ భగలా ముఖి శక్తి పీఠం అమ్మవారి యొక్కవిశిష్టలు తెలుసుకొని అనేకమంది భక్తులు ప్రతినిత్యం ప్రజలు భారీ సంఖ్యలో ప్రతినిత్యం అమ్మ వారిని దర్శించుకోవడం కోసం రావడం జరుగుతుంది అమ్మవారి ప్రీతి పాత్రమైన రోజుఅమావాస్య కావడం సందర్భంగా శ్రీ భగలాముఖి అమ్మవారి వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ప్రాంగణంలోని యాగశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించగా ఆలయ భూదాత పబ్బస్వరూప రాణి రమేష్ గుప్తా పలువురు భక్తులు పెద్ద ఎత్తున యజ్ఞం లోపాల్గొనగా ఆలయ ట్రస్టు చైర్మన్ ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల లక్షి వెంకటేశ్వరశర్మ పండితులు భగలాముఖి అమ్మవారికి మహా మంత్రహవనం మహాపూజ అర్చన పంచామృతలతో అభిషేకం హరిదార్చన హవనం పూర్ణాహుతితో విశేష పూజలతో ముగించారు.వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి యొక్క విశేషాలు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అమావాస్య సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కీర్తిశేషులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త వారి స్మారకార్థం కుటుంబ సభ్యులు పబ్బ స్వరూప రాణి రమేష్ గుప్త పబ్బ స్వాతి మహేష్ గుప్తా అన్నదాన కార్యక్రమాన్ని వచ్చిన భక్తులకు వివిధ రకాల తో తయారు చేసిన అన్నదానం వితరణ చేశారు.వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరించారు .భక్తులకు షామియానాలు ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ముదిరాజ్,బాసంపల్లి పోచగౌడ్ కొండల్ యం. రాజు, దొడ్ల అశోక్, రాజీపేట రాములు, డ్రైవర్ సాయి, రాజపేట శేఖర్, సాకలి రమేష్, పీఎంజి యువసేన సభ్యులు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పద్మశాలి నిరుపేదలకు చేయూత

**గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్**





విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాగట్లపల్లి గ్రామానికి చెందిన షేర్ల భూలక్ష్మి భర్త కృష్ణ గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండు కాళ్లు విరగడం మరియు వెన్నుపూస నొప్పితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబ పోషణకు కష్టాలు పడుతున్నారని తెలిసిన వెంటనే, పద్మశాలి సేవా సంఘం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ కులబాంధవులు మరియు యువజన సంఘం సభ్యులు స్పందించారు.పద్మశాలి నిరుపేదలకు చేయూత 7వ కార్యక్రమంలో భాగంగా బాధిత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు రూ.8,000 నగదు సహాయం అందజేయడం జరిగింది. మొత్తం సుమారు రూ.16,000 విలువైన సహాయాన్ని అందించినట్లు పద్మశాలి సేవా సంఘం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాస్ తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి తలకొక్కుల శ్రీలత–మధుసూదన్, దుడుక చక్రధరి, స్వర్గం శ్రీనివాస్, గాడిపల్లి అనూఫ్, దేవసాని హనుమాన్ దాస్, వడ్డేపల్లి సత్యనారాయణ, తలకొక్కుల ప్రేమ్ కుమార్ తదితరులు ఆర్థిక సహకారం అందించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బొల్లిబత్తుల దేవదాసు మాట్లాడుతూ కుల బాంధవులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బాధిత కుటుంబాల వివరాలను కార్యవర్గ సభ్యులకు తెలియపరచి తమకు చేతనైనంత సహాయం అందించి భవిష్యత్తు కార్యక్రమాలకు సహకరించగలరని సంఘ సభ్యులను కోరడం జరిగింది. సిద్దిపేట జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూఫ్ మాట్లాడుతూ, తన ఆధ్వర్యంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిని దాటి, సభ్యుల స్వంత నిధులతో రాగట్లపల్లి తరహాలో సిద్దిపేట జిల్లాలోని ఇతర గ్రామాల్లో కూడా సేవా కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. సభ్యుల వ్యక్తిగత సహకారంతో మరింత విస్తృత స్థాయిలో సేవలను కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధికి బయట కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించే ఈ ప్రయత్నానికి తమ సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి మరింత సహాయం చేయాలనుకునే దాతలు ఫోన్‌పే ద్వారా బాధితురాలి చిన్న కుమార్తె వడ్డేపల్లి రమ్యకు సహాయం అందించాలని కోరారు. ఫోన్‌పే నంబర్: 91776 46387 ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతూరి సౌందర్య రాజు, గ్రామ మాజీ సర్పంచ్ మహేష్‌ని పాండు, వడ్డేపల్లి కరుణాకర్, నాగపురి చంద్రం, స్వర్గం చంద్రం సర్, దేవసాని వాసుదేవ్, గజ్వేల్ యువజన సంఘం ఉపాధ్యక్షులు షేర్ల నర్సింలు, మాదాసు కృష్ణ, మంగళపల్లి సత్యనారాయణ, పెండెం కృష్ణ, కంటి అద్దాల సుధాకర్, బండ్ల కోటి, గ్రామస్తులు షేర్ల రాములమ్మ, షేర్ల సంజీవులు, షేర్ల యాదగిరి, మహేషుని కృష్ణ (ఆర్.ఎం.పీ) తదితరులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డెంగ్యూ జ్వరం పట్ల అప్రమత్తంగా ఉండాలి - డాక్టర్ రాజశేఖర్ గౌడ్



విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో " జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా గ్రామంలో ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ హాజరైనారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ జ్వరము చాలా ప్రాణాంతకం అయిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇండ్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి విలువ మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని దోమల వ్యాప్తిని అరికట్టాలని రానున్న వర్షాకాలంలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని,డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలని గ్రామంలో ఉన్న ఆశ వర్కర్లు గాని స్థానిక ఏ. ఎన్. ఎం.గాని సంప్రదించాలని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు.యాక్ట్ యూనిట్ అండ్ ఎలిమినేట్ డెంగ్యూ అనే నినాదంతో ప్రజలకు డెంగ్యూ నివారణ పై అవగాహన కల్పించారు.దోమ చిన్నది ప్రమాదం పెద్దదని హెచ్చరించారు. దోమల వల్ల మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఇంకా అనేక రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. మనము ఇంటి దర్వాజాలకు, కిటికీలకు, "మెష్ జాలి" ఏర్పాటు చేసుకోవాలని ఓడమాస్, ఆల్ అవుట్ లాంటి వాడుకోవాలని, ఇంటిలోకి దోమలు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాజు ,వార్డు మెంబర్లు కిష్టయ్య, సంతోష్ ,నర్సింలు, ఆదిమూలం నారాయణ , సూపర్వైజర్ ఫాతిమా స్థానిక ఏ. ఎన్. ఎం రజిత, ఆశా వర్కర్లు ఉమా, సంతోష, హెల్త్ అసిస్టెంట్స్ కాసుల జితేందర్ రెడ్డి, ఎన్ .సురేష్ కుమార్ గ్రామ శానిటేషన్ సిబ్బంది గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు.. విశేషమైన విశిష్టత గల రోజు 16వ తేదీ శనివారం..**





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : మామూలుగా అయితే ప్రతి అమావాస్యనాడు పరమశివుడిని భక్తితో ఆరాధిస్తారు. కానీ ఈ 16వ తేదీ నాడు వచ్చిన అమావాస్యకు చాలా విశిష్టత ఉంది. సమస్త లోకాలు ఎవరికి అయితే భయపడతారో ఆ మహా శనీశ్వరుడి జయంతి ఈ శనివారం నాడు వచ్చింది. మామూలుగా అయితే కూడా శనివారం నాడు నవగ్రహాలకు పూజలు చేస్తారు. శని బాధలు ఉండకూడదని ఆ శనీశ్వరుడికి తైలాభిషేకం చేస్తారు. అది అమావాస్య నాడు శనివారం కలిసి వస్తే ఆ రోజు శనీశ్వరుడికి ఇష్టమైన రోజుగా భావించి ప్రత్యేకంగా పూజలు చేస్తారు. కానీ ఈ 16వ తేదీనాడు వచ్చిన అమావాస్య మూడు విశిష్టతలతో కూడుకున్నది. శనీశ్వరుడికి ఇష్టమైన శనివారం అందులో అమావాస్య ఆపై అతని జయంతి.. ఇంకేముంది అన్ని రకాలు కలిసి వచ్చిన ఈ రోజును భక్తులు వదులుకుంటారా.. శనీశ్వర ఆలయం ఎక్కడ ఉందా అని వెతుక్కుంటూ పరుగులు పెడతారు.. అంతేకాకుండా అమావాస్యనాడు మహాశివుడికి పంచామృతాలతో అభిషేకం చేసి నైవేద్యములు సమర్పిస్తే అంతా మంచి జరుగుతుందనే నమ్మకం ఆయన భక్తులలో ఉంటుంది. ఇది అలా ఉంచితే సదాశివపేటలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో అమావాస్యను పురస్కరించుకొని భక్తులు ఘనంగా అభిషేకాలు పూజలు చేశారు. 1983 84 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా పూజ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కిష్టయ్య దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బసవరాజు స్వామి నేతృత్వంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. మంగళహారతులు అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం గావించారు. మల్లికార్జున స్వామిని దర్శించడానికి సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్– ప్రస్తుత కో ఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ , అశోక్, మున్సిపల్ మేనేజర్,శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంకా చాలామంది భక్తులు రాగా ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల మిత్రబృందం అధ్యక్షుడు గంట శివయ్య ఆధ్వర్యంలోని మిత్రులు శంకర్ గౌడ్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్, వెంకట్రావు,జనార్దన్, సంగమేశ్వర్, నందు, రవి, ప్రమోద్ పటేల్, కందికృష్ణ, రజనీకాంత్, రవి టీచర్ పాల్గొన్నారు.

# ఈజీఎస్ పనులను పరిశీలించిన ఎంపీడీవో క్రాంతి కుమార్





విజేత: పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్ మండలంలో వీరోజిపల్లి గ్రామంలో జరుగుతున్న ఈజీఎస్ పనులను పరిశీలించారు ఎంపీడీవో క్రాంతి కుమార్ మాట్లాడుతూ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో మాట్లాడి, వేసవి దృష్ట్యా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ మరియు నిర్వహణపై సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.వీరోజిపల్లి గ్రామంలో ని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నిల్వలు మరియు రైతులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

# నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

- బాధిత కుటుంబానికి ఊరట
- నేరస్థులు చట్టం నుండి తప్పించుకోలేరు
- పిపి వినోద్ రావు

విజేత, మామడ : చట్టం నుండి ఎవ్వరూ తప్పించుకోలేరు" అనే మాటలను నిజం చేస్తూ నిర్మల్ జిల్లా సెషన్స్ కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. 2019లో నమోదైన కేసులో నిందితుడికి అయిదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో బాధిత కుటుంబానికి ఊరట లభించింది.2019లో నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన Cr.No.77/2019 కేసు విచారణ గత ఆరేళ్లుగా కొనసాగింది. సోఫీనగర్‌కు చెందిన 60 ఏళ్ల వృద్ధురాలు బాతిని గంగామణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసులో నిందితుడిగా ఉన్న మెంద్ర పన్నాలాల్ అలియాస్ రాజు (26), వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. స్వస్థలం నేరడిగొండ మండలం బుర్కపల్లి కాగా, ప్రస్తుతం నిర్మల్ బైల్ బజార్‌లో నివాసం ఉంటున్నాడు.శుక్రవారం రోజున CRLA No.23/2025 పై విచారణ పూర్తి చేసిన జిల్లా న్యాయమూర్తి శ్రీవాణి నిందితుడికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.తీర్పు అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. వినోద్ రావు మాట్లాడుతూ, "నేరం చేసిన వారికి శిక్ష తప్పదు. చట్టం నుండి ఎవ్వరూ తప్పించుకోలేరు" అని పేర్కొన్నారు.కాగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. వినోద్ రావు పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్ 30తో ముగిసింది. అయినప్పటికీ చివరి వరకు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ కేసులను వాదించారు. తన పదవీకాలంలో అనేక కీలక కేసుల్లో బలమైన వాదనలు వినిపించి నిందితులకు శిక్షలు పడేలా చేశారు. ముఖ్యంగా ఒకే నెలలో 12 కేసుల్లో కన్విక్షన్ సాధించడం ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.మరో సారి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆయనకే అవకాశం కల్పిస్తారా లేదా కొత్తవారికి




బాధ్యతలు అప్పగిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.ఈ కేసును నిర్మల్ టౌన్ ఎస్ఐ జె.వి.ఆర్. రాజు దర్యాప్తు చేయగా, కోర్టు విచారణ సందర్భంగా సీడీఓ పీసీ 3569 ఆర్. అనిల్, ఏఎల్ఓ హెచ్‌సీ ప్రభాకర్, ఎల్ఓ ఎస్ఐ కె. రమేష్ హాజరయ్యారు. కాగా పబ్లిక్ పదవీ విరమణ పొందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోద్ రావు పదవీకాలాన్ని మరికొంత కాలం పొడిగించాలని న్యాయార్థులు, ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

- ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేస్రం భాస్కర్
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ఎఐవైఎఫ్ నిరసన

విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ శనివారం ఎఐవైఎఫ్ ఆదిలాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.కలెక్టర్ చౌక్ నుంచి బాబు జగ్జీవన్‌రామ్ చౌక్ వరకు మోటార్‌సైకిళ్లను లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చమురు సంక్షోభాన్ని ఎదుర్కొనే విషయంలో విఫలమైందని విమర్శించారు.గత పదేళ్లలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఉపశమనం కల్పించకుండా పెట్రోల్ కంపెనీలకు లాభాలు చేకూర్చారని ఆరోపించారు. ప్రస్తుతం నష్టాల పేరుతో మళ్లీ ధరలు పెంచడం తుగ్లక్ పాలనకు నిదర్శనమని అన్నారు. అమెరికా




ఒత్తిడితో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపిస్తూ, వెంటనే పెంచిన ధరలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా నాయకులు ఆకాష్, గజానంద్, రవి, బాబూ, హరీష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భావే పండుగను ఘనంగా నిర్వహించిన ఆదివాసీలు

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని బలన్‌పూర్, అనంతపూర్, దెగమా, కాండ్లి, భూతాయి కే, అందుగూడ, చిన్న హత్నూర్, రాంనగర్,జాతర్లతో పాటు పరిసర ఆదివాసీ గ్రామాల్లో సంప్రదాయ భావే పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆచారాన్ని ఆదివాసీ ప్రజలు ఎంతో భక్తి, విశ్వాసాలతో నిర్వహిస్తూ తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటున్నారు. పండుగ సందర్భంగా గ్రామ చిన్నారులు గుంపులుగా తిరుగుతూ చూడూర్ భావే కుహు కుహు,డగూర్ భావే కుహు కుహు, అంటూ ప్రత్యేక గీతాలు పాడారు. ఈ గీతాలతో గ్రామ వీధుల్లో సందడి నెలకొంది. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుకుంటూ ఈ పండుగను నిర్వహిస్తారని గ్రామ పెద్దలు తెలిపారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం భావే పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఈ పండుగ ద్వారా ఆ సంవత్సరంలో వర్షాల పరిస్థితి ఎలా ఉండబోతుందో, ఏ దిశ నుంచి మేఘాలు వచ్చే అవకాశముందో, వ్యవసాయ కాలం అనుకూలంగా ఉంటుందో లేదో పెద్దలు అంచనా వేస్తారని చెప్పారు. రైతులు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రకృతి దేవతలను ప్రార్థిస్తారు. పండుగలో భాగంగా గ్రామస్తులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు,



యువకులు, చిన్నారులు కలిసి జానపద గీతాలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేశారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. బజార్ హత్నూర్ మండలంలోని దాదాపు అన్ని ఆదివాసీ గ్రామాల్లో ఇదే విధంగా భావే పండుగను నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఆధునిక కాలంలో కూడా తమ మూల సంస్కృతిని మరవకుండా ఆదివాసీలు ఇలాంటి సంప్రదాయ పండుగలను కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోరాదు
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

విజేత మామడ: స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ అమలు విధానంపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపట్టబోయే ఎస్ఐఆర్ ప్రక్రియలో నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), ఎన్నికల సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎస్ఐఆర్ నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్, ఫారాల నిర్వహణ తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.ఓటరు ప్రోజెనీ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా క్షేత్ర




స్థాయిలో జాగ్రత్తగా పరిశీలనలు చేపట్టాలని పేర్కొన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలుకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఎన్నికల ప్రక్రియపై పూర్తి స్పష్టత కల్పిస్తామని తెలిపారు.ఓటరు ప్రోజెనీ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలనలు నిర్వహించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీఓకు ప్రజాప్రతినిధులు, నాయకుల సన్మానం



విజేత, మామడ : ఇటీవల మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన గంగాసాగర్ రెడ్డి ని శనివారం రోజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కిషన్ రావు పేట్ సర్పంచ్ రాథోడ్ వసంత్ రావు, జై రాం తాండ సర్పంచ్ జాదవ్ కైలాష్, గాయద్ పెల్లి సర్పంచ్ రాథోడ్ సోనియా సంతోష్, నాయకులు జై సింగ్,రామారావు తదితరులున్నారు.ఇక్కడ ఎంపీడీవో గా ఉన్న సుశీల్ రెడ్డి పదోన్నతి పొంది దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గా నియమితులయ్యారు.

# కళలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




విజేత, మామడ : సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. శనివారం నిర్మల్ అర్బన్ మండలం సోఫీనగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళలు, హస్తకళలు, సాంస్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు కళలు, సాంస్కృతిక రంగాల్లో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ రాజు, ఎంఈఓ పద్మ, పాఠశాల ప్రిన్సిపల్ డానియల్,అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తికి ఘన సన్మానం

- ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్, ఆర్టిజన్ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి
- బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు



విజేత గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇటీవ ల ఎన్నికైన మరాఠీ కృష్ణమూర్తిని గజ్వేల్‌లోని వారి నివాసంలో పలువురు నాయకులు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేయాలి. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో బీఎంఎస్ కీలక పాత్ర పోషిస్తోంది. నూతన రాష్ట్ర కమిటీ కార్మికుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, సంఘ బలోపేతం భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మరాఠీ కృష్ణమూర్తికి కప్పర ప్రసాదరావు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పుంటి శీను, జిల్లా ఉపాధ్యక్షులు బాలు భూపతి రాజు,గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గుడాల శేఖర్, ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు,రాష్ట్ర నాయకులు సిద్ధల రవి,బైరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

## చిన్నారులలో సృజనాత్మకతను ఆవిష్కరిస్తున్న బాల భవన్

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి





విజేత, నిజామాబాద్ ప్రతినిధి : చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు బాల భవన్ ఆధ్వర్యంలో వేసవిలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తున్నాయని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ప్రశంసించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని బాల భవన్ లో శనివారం "కళా వైభవం – కలర్స్ ఆఫ్ చైల్డ్ హుడ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ ఉమారాణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బాల భవన్ లో శిక్షణ పొందుతున్న బాలబాలికలు తమ సృజనను చాటుతూ అందంగా ఆకట్టుకునే రీతిలో తయారు చేసిన కళాకృతులు, ఎంతో హృద్యంగా గీసిన కళాకృతులను ఆసక్తితో తిలకించారు. చక్కటి పెయింటింగ్స్ గీసిన 7వ తరగతి విద్యార్థి సాయి రుధిర్ కళా నైపుణ్యాన్ని కలెక్టర్ మెచ్చుకుంటూ, చిన్నారికి బహుమతిని అందించి ప్రోత్సహించారు. పేరిణి, కోలాటం నృత్యాలతో అలరింపజేసిన చిన్నారులను, వెంట్రిలాక్విజంతో ఆకట్టుకున్న జాదూ యుగంధర్ రంగనాథ్ ను సైతం కలెక్టర్ ప్రశంసించారు. ప్రస్తుత వేసవి శిక్షణ తరగతులలో బాల భవన్ లో 720 మంది చిన్నారులకు ప్రవేశాలు కల్పించగా, వారికి శాస్త్రీయ సంగీతం, నృత్యం, మిమిక్రీ, కర్రసాము, డ్రాయింగ్, యోగా, మ్యాజిక్ తదితర 30 అంశాలలో అందిస్తున్న అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి నిర్వాహకులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభా వేదిక దిగి కలెక్టర్ చిన్నారుల మధ్యకు వెళ్లి వారికి ఆయా అంశాలపై ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. చిన్నారులు అందరికీ చాక్లెట్లు పంచుతూ, ప్రతిభ చాటిన బాలబాలికలకు బహుమతులు అందించారు. బాలభవన్ ద్వారా చక్కటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులను అభినందించారు. చిన్నారులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు తమ పిల్లలను బాల భవన్ లో చేర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ ద్వారా పిల్లల్లోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, వారికి ఇష్టమైన అంశాలలో తర్ఫీదు ఇవ్వడం వల్ల నైపుణ్యాలు మరింతగా మెరుగవుతాయని అన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని చిన్నారులకు ఉద్బోధించారు. నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ, నేటి చదువులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాల భవన్ ద్వారా అందిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాలు చిన్నారులకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తూ, వారిలో సృజనాత్మకతను, నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. ఈ తరహా అవకాశాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్, బాల భవన్ సూపరింటెండెంట్ ఉమాబాల, మాజీ పర్యవేక్షకుడు ప్రభాకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి తక్షణ చర్యలు చేపట్టాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి







విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బీఎల్ఏ ల నియామకం జాబితాను నిర్ణీత ఫార్మాట్ ప్రకారం అందించాల్సిందిగా రాజకీయ పార్టీలను మరోమారు లిఖితపూర్వకంగా లేఖల ద్వారా కోరాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అమలు తీరుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. గడిచిన వారం రోజుల నుండి ప్రత్యేక చొరవ చూపుతున్న ఫలితంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కూడా మ్యాపింగ్ ప్రక్రియలో ఆశించిన పురోగతి వచ్చిందని, గడువు లోపు మ్యాపింగ్ ను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. ఎస్.ఐ.ఆర్ అమలు కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ ను వెలువరించిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి నిర్ణీత ఫార్మాట్ లో వారి వివరాలు సమర్పించేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా, తీవ్ర జాప్యం జరుగుతోందని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలోనైనా బీ.ఎల్.ఓల సత్వర నియామకం ఆవశ్యకత గురించి నొక్కి చెప్పాలని, ప్రతీ వారం ఈ.ఆర్.ఓల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎస్.ఐ.ఆర్ అమలు తీరు గురించి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పక్కాగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారికి సహకారం అందించేందుకు వీలుగా వాలంటీర్లను సమకూర్చాలని ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల పేర్లు కలిగిన ఓటర్లను మ్యాపింగ్ సందర్భంగా ఖచ్చితంగా గుర్తించేలా చూడాలన్నారు. తప్పులు లేకుండా ఎన్యుమరేషన్ ఫారం ఎలా నింపాలి అనే దానిపై బీ.ఎల్.ఓలకు శిక్షణ అందించాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ జూన్ 15వ తేదీ లోపు పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రముఖుల ఓటరు మ్యాపింగ్ పూర్తయ్యిందా లేదా అన్నది ఈ.ఆర్.ఓలు స్వయంగా పరిశీలన జరపాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరు, ప్రగతి గురించి రోజువారీగా ఆన్లైన్ లో వివరాలు పొందుపర్చాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సాంకేతిక సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాల వారీగా బీ.ఎల్.ఓల పేరు, ఫోన్ నెంబర్లతో కూడిన వివరాలను ఓటర్లకు తెలిసేలా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలన్నారు. ముఖ్య కూడళ్ళలో బీ.ఎల్.ఓల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. గుర్తింపు కార్డులు లేని బూత్ లెవల్ అధికారులకు క్యూ.ఆర్ కోడ్ తో కూడిన ఐ.డీ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగా, 6, 7, 8 ఫారాల పెండింగ్ క్లెయిమ్ లను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, ఎస్.ఐ.ఆర్ అమలు కావడానికి ముందే జూన్ 5వ తేదీ లోపు అన్ని క్లెయిమ్ లు పరిష్కారం కావాలని గడువు విధించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నిజామాబాద్ ఆర్.డీ.ఓ రాజేంద్రకుమార్, బాన్సువాడ ఆర్.డీ.ఓ రవీందర్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సీ.పీ.ఓ రతన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలలో హస్త కళలు సాంస్కృతిక కార్యక్రమం





విజేత ,గణపురం: గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాల లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగాకళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలుఅనే అంశంపై ఘనంగా సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నుండి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుతూ అద్భుతమైన ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి ఎం. రాజేందర్,సిఎంఒ రమేష్,ఏఎంఒ విజయపాల్ రెడ్డి,టీజీ ఎంఎస్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి హాజరయ్యారు.అదేవిధంగా జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం అనంతరం ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాల ప్రదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సాంస్కృతిక ఉత్సవం విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు.

## భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

### - విద్యార్థి సాత్విక్ ను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఒలంపియాడ్ సైన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాత్విక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడు తూ ప్రతి విద్యార్థి పాఠశాల విద్యతో పాటు ఇతర సబ్జెక్టుల విజ్ఞానాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే క్రీడల్లోనూ తర్ఫీదు పొందాలని సూచించా రు. వేసవి సెలవులను వృధా చేయకుండా ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో శిక్షణ పొందాలన్నారు. పేద విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంద ని తెలిపారు. తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి సాత్విక్ ఉత్తమ ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందన్నారు.

## రైలు లో గంజాయి పట్టివేత



విజేత, నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో నాగావళి ఎక్స్ ప్రెస్ రైలులో గంజాయి రవాణా అవుతుందన్న సమాచారం మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ఓ స్వప్న ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించారు. మహారాష్ట్రలోని గడిపురకు చెందిన పునం చంధ్ శంకర్ రావు చౌధరి వద్ద 5.35 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ పట్నం నుంచి రూ.1,33,750 విలువైన ఎండు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నారని గుర్తించామని తెలిపారు. పునంచంద్ శంకర్ రావు చౌధరిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్ హెచ్ఓ స్వప్న తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ మల్లేష్, సిబ్బంది మోహన్ సింగ్, గౌతం, దేవేంధర్, రాజేంధర్ లు పాల్గొన్నారు.

## కోటగుళ్ళలో భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ పూజలు



విజేత, గణపురం : గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం అమావాస్య పర్వదిన సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# నమ్మకానికి నిలువుటద్దం.. 'అశ్వని'కి తిరుగులేదు!

## - వన్నె తగ్గని ఆదరణ.. - 'ఫ్రాడ్' ఆయిల్‌ల హడావుడిని తిప్పికొట్టిన ప్రజల విశ్వాసం

విజేత, ఎడిటర్ డా. బి అనిల్ కుమార్

మార్కెట్‌లోకి ఎన్ని కొత్త బ్రాండ్లు వచ్చినా, రంగురంగుల అడ్వర్టైజ్‌మెంట్లతో ఎన్ని మాయ మాటలు చెప్పినా.. దశాబ్దాల కాలంగా 'అశ్విని హెయిర్ ఆయిల్' సంపాదించుకున్న నమ్మకం మాత్రం ఇసుమంతైనా తగ్గలేదు. ప్రజల ఆదరణలో అగ్రగామిగా నిలుస్తూ, నమ్మకానికి మారుపేరుగా అశ్విని తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఇటీవల కాలంలో 'హిక్కీ పీక్కి' వంటి నాణ్యత లేని, మోసపూరిత ఆయిల్‌లు సోషల్ మీడియా ప్రచారంతో వినియోగ దారులను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించినప్పటికీ, చైతన్య వంతులైన ప్రజలు వాటిని తిర-స్కరించి మరోసారి అశ్విని పట్ల తమకున్న అచంచల విశ్వాసాన్ని చాటుకున్నారు.




### ప్రకటనల మాయాజాలం.. అసలు నిజం ఇదీ

నేడు మార్కెట్‌లో రాత్రికి రాత్రే జుట్టు పెరుగుతుందంటూ, అద్భుతాలు జరుగుతాయంటూ కొన్ని సంస్థలు క్లెయిమ్ చేస్తున్నాయి. ముఖ్యంగా 'హిక్కీ పీక్కి' వంటి కొన్ని ఆయిల్‌ల విషయంలో జరుగుతున్న అతి ప్రచారం, కేవలం వినియోగదారుల అవసరాలను సొమ్ము చేసుకోవడానికే తప్ప వాటిలో వాస్తవికత లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. శాస్త్రీయత లేని తయారీ విధానం, తప్పుడు వాగ్దానాలతో వస్తున్న ఇటువంటి 'ఫ్రాడ్' ఆయిల్‌ల పట్ల జనం అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### అశ్విని ప్రత్యేకత..ఇంటింటి ఆత్మీయ బంధం

అశ్విని హెయిర్ ఆయిల్ మొదటి నుంచి మూలికల స్వచ్ఛతకు, నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. కేవలం ప్రచారం కోసమే కాకుండా, ఫలితాల ఆధారంగానే నిలకడైన విశ్వాసంతో అశ్విని కోట్లాది కుటుంబాల్లో ఒక భాగమైపోయింది. మోసాలకు తావులేకుండా ఫ్యాన్సీ ప్యాకింగ్‌లు, ఫేక్ రివ్యూల కంటే కూడా వినియోగదారుల సంతృప్తిపైనే అశ్విని పయనం కొనసాగుతోంది.

### వినియోగదారుల తీర్పు

మాయాజాలంతో కూడిన ప్రకటనలను చూసి కొంతమంది తాత్కాలికంగా ఆకర్షితులైనప్పటికీ, ఆ ఆయిల్‌ల వల్ల ఎటువంటి ఉపయోగం లేకపోగా మరికొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బాధితులు వాపోతున్నారు. ఈ క్రమంలోనే, "పాతదే బంగారం" అన్న చందంగా మళ్ళీ అశ్విని హెయిర్ ఆయిల్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ఎన్ని కొత్త ఆయిల్‌లు పుట్టుకొచ్చినా, ప్రజల గుండెల్లో అశ్విని స్థానం చెక్కు చెదరలేదని తాజా మార్కెట్ ట్రెండ్స్ నిరూపిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే.. నమ్మకం ఎక్కడ ఉంటే విజయం అక్కడ ఉంటుంది. అశ్విని హెయిర్ ఆయిల్ విషయంలో ప్రజల విశ్వాసమే దానికి నిలువెత్తు నిదర్శనం.









# ఇంటింటికి నల్ల కనెక్షన్ ఉండగా

## - ట్యాంకులు ఎందుకు దండగ

- పంచాయతీ నిధులు దుర్వినియోగమేనా..?
- సీజనల్ వ్యాధులు ప్రభలించకుండా ముందు జాగ్రత్తలు చర్యలు చేపడుతున్నారా..?

విజేత, బయ్యారం : గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మక పథకం మిషన్ భగీరథ పథకం ఈ పథకం ద్వారా గ్రామాలు,పట్టణాలకు ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని పైప్‌లైన్ ద్వారా అందించడం. 2015లో ప్రారంభించారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను తగ్గించడానికి మహిళలు బిందెలు పట్టుకొని కిలోమీటర్ల దూరం నడిచి నీరును తెచ్చుకునేవారు. ఇలాంటి సమస్యలను స్వస్తి పలకడానికి పైప్‌లైన్ నెట్‌వర్క్ నిర్మాణం ద్వారా ఫ్లోరైడ్ ప్రభావం లేకుండా శుద్ధమైన నీరు అందిచడం.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయి అనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకంను కెసిఆర్ హయాంలో తాగునీటి పథకంను ప్రారంభించారు. అప్పటినుండి ప్రజలు మంచినీటి కష్టాలు తీరాయి అంటూ సంతోషంగా ఇంట్లోనే నల్లాల ద్వారా నీటి సౌకర్యాన్ని వినియోగించుకున్నారు.కానీ ప్రభుత్వం మారిపోవడంతో మళ్లీ నీటి కష్టాలు మొదలైనట్లు ప్రజలు ఆవేద వ్యక్తం చేసేస్తు న్నారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బాలాజీ పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికి నల్ల కనెక్షన్ ఉండగా వీధులలో ట్యాంకులు నిర్మించడంతో తమ ఇంట్లో ఉన్న నల్ల కనెక్షన్ ద్వారా నీళ్లు రావేమో నని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మహిళలు మళ్లీ బిందెలు పట్టుకొని రోడ్లు ఎక్కాల్సిందేనా అన్నట్లు తయారైనది.గ్రామపంచాయతీ నిధులు ఈ విధంగా దుర్వినియోగం చేసే బదులుగా రాబోయే వర్షాకాలం సీజన్లో పంచాయతీ పరిధిలోని గ్రామాలలో డెంగ్యూ,మలేరియా ప్రబలించకుండా ముందు జాగ్రత్తలు చేపడితే బాగుంటుంది అన్నట్లుగా ప్రజలు విమర్శలు చేస్తున్నారు.



# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెంకట శివాజీ మృతికి విడదల రజిని నివాళులు



విజేత, సొలస : యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల వాలంటీర్ విభాగం అధ్యక్షులు వెంకట శివాజీ అకాల మరణం చెందడం పట్ల మాజీ మంత్రి విడదల రజిని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సొలస గ్రామంలోని ఆయన నివాసానికి చేరుకున్న విడదల రజిని, వెంకట శివాజీ భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

## అమావాస్య పర్వదినం రోజున శనేస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



విజేత,రామసముద్రం : మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో కొలువైన శ్రీ శనేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, శనివారం ఆలయ పూజారి నాగార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో పచ్చని తోరణాలు కట్టి పుష్పాలతో అలంకరణ చేసి స్వామి వారికి తైలాభిషేకం, నల్లనువ్వులు, వస్త్రాలు సమర్పించి అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని భక్తులకు దర్శనం బాగ్యం కల్పించి తీర్థ ప్రసాధాలు అందజేశారు. భక్తులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించి దోష నివారణకు అవాల నూనెతో దీపారాధన చేశారు.ఆలయ పూజారి మాట్లాడుతూ పురాణకథనం ప్రకారం ఆవనూనె శనిదేవునికి అత్యంత ప్రీతికరమైనదని, స్వామివారికి నూనె సమర్పించడం ద్వారా శని దోషం శాంతించి, మనస్సుకు శాంతి కలుగుతుందని ఒక కథప్రకారం హనుమంతుడు శనీశ్వరుడుని రావణుడి చెరనుంచి విముక్తి చేసినప్పుడు ఆయన శరీరానికి ఆవనూనె పూయడంతో ఉపశమనం కలిగిందని, అప్పటినుంచే శని దేవునికి నూనె సమర్పించే సంప్రదాయం ప్రారంభమైందని పురాణాల్లో ఉన్నాయన్నారు.

## మండల కేంద్రం, మేజర్ పంచాయతీ చెంబకూరు లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ




విజేత, రామసముద్రం : వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించనప్పుడే స్వచ్ఛత లక్షం నెరవేరుతుందన్నారు ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం మరియు చెంబకూరు గ్రామ పంచాయతీ, మండలంలోని పలు స్వర్ణ గ్రామ పంచాయతీలలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, అన్నపూర్ణ, కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే స్వచ్ఛత లక్ష్యం నెరవేరుతుందన్నారు, దీనికోసం ప్రజలందరూ భాద్యతతో వ్యవహారించాలన్నారు,ప్లాస్టిక్ రహిత రాష్ట్రం గా తీర్చి దిద్దుటలో మనమందరం.కృషి చేస్తూ ఎస్ హెచ్ యువతకు గ్రీన్ ఎంటర్ప్రెనేర్షిప్ పైన అవగాహన,ఎస్ డబ్ల్యూ పి సి ల నిర్వహణ లో ఎస్ హెచ్ జి భాగస్వామ్యం, ఇంటి వద్దే పొడి చెత్త సేకరణ, ప్రతి ఎస్ డబ్ల్యూ పి సి లో వెర్మీ తయారు, సింగల్ యూస్ ప్లాస్టిక్ ,పాత్రలు , దారపు సంచులు వినియోగించు కోవాలని స్వచ్ఛ పథం కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు క్లుప్తంగా వివరించారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లతీఫ్ ఖాన్ , ఎంపిడిఓ 1అన్నపూర్ణ ,డిప్యూటీ ఎంపిడిఓ 2కృష్ణ వేణి,ఏపీ వో మాధవి , పంచాయతీ సెక్రటరీ లు మునస్వామి నాయక్,రెడ్డిశేఖర్, మారెప్ప, పలు గ్రామాల పంచాయతీ సెక్రటరీ వివిధ శాఖల సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.




## బొత్స సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన ముదునూరి మురళీకృష్ణంరాజు



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : విశాఖపట్నంలోని నివాసంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని బొత్స సత్యనారాయణ సూచించినట్లు సమాచారం. కార్యకర్తలతో నిరంతరం మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది.ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ముదునూరి మురళీకృష్ణంరాజు వివరించారు. ముఖ్యంగా రైతులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నాయకులు స్పందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి కూడా మురళీకృష్ణంరాజు బొత్స సత్యనారాయణకు వివరించినట్లు తెలిసింది. పేద విద్యార్థులకు సహాయం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు చేయూత, వైద్య సహాయం, సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తోందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలని, ప్రజల్లో పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని ఇద్దరు నేతలు అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు నాయకత్వం అండగా ఉంటుందని బొత్స సత్యనారాయణ భరోసా ఇచ్చినట్లు సమాచారం.ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని నేతలు నిర్ణయించుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించే దిశగా చర్యలు చేపట్టాలని సమావేశంలో చర్చించినట్లు తెలిసింది.

## బాధితులకు అండగా ఉంటాం

- **విష ఆహార ఘటనలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు**



విజేత, భీమవరం : పశ్చిమ గోదావరి జిల్లా గణపవరం మండలం ఎస్ కొండేపాడు గ్రామానికి చెందిన 12 మంది కూలీలు అస్వస్థతకు గురి కావడం బాధాకరమని, బాధితులకు అండగా ఉంటామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం భీమవరంలోని ఇంపీరియల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే అంజిబాబు పరామర్శించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వైద్యులు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిముర్తులు, పొత్తూరి బాపిరాజు, యలమంచిలి శ్రీనివాస్, కాపా అమర్ బాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించిన పోలీసులు అధికారులు మరియు సిబ్బంది

- **విష ఆహార ఘటనలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు**





విజేత, పల్నాడు : పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకుప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లలో పోలీసు అధికారులు సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లోపల , ఆవరణలలో,పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పరిసరాలను పరిశుభ్రం చేశారు.పిచ్చి మొక్కలను తొలగించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు.

## కిషోరి బాల బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సు



ఆరోగ్య సిబ్బంది ఎం.ఎల్ హెచ్ వి ఏఎన్ఎం ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

విజేత, భీమవరం : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం వెంప గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షాహిదా ఖానం మరియు అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో కిషోరి బాల బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతి మంగళవారం అలాగే ప్రతి శుక్రవారం జూన్ 11 వరకు ఈ అవగాహన సదస్సులను నిర్వహిస్తామని ఏ విలేజ్ కి సంబంధించిన ఆ విలేజ్ అంగన్వాడి కార్యకర్తలు ఈ అవగాహన సదస్సులను నిర్వహిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాల బాలికలకు మంచి ఆహారంపై అవగాహన కల్పించే విధంగా ఈరోజు బాల బాలికలకు రాగి జావా తీసుకోవడం వల్ల కలిగే ఆహార ప్రయోజనాల గురించి వారికి తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వెంకటలక్ష్మి విజయలక్ష్మి అరుణ మరియు

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

# కోర్టులు ఆధునిక దేవాలయాలు

**- పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి Dr. B. లక్ష్మీనారాయణ**







విజేత, భీమవరం : 18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక దాడుల నుండి రక్షణగా పోక్సో చట్టం 2012 తీసుకురావడం జరిగిందని, బాధితులు న్యాయం కోసం నిర్భయంగా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని, పోక్సో కేసుల్లో ఎక్కువగా నేరస్తులు బాధితురాలి స్నేహితులో, రక్త సంబంధీకులో, బంధువులో, తెలిసినవారో ఉంటారనీ, బాలికలు జాగ్రత్తగా ఉండాలి, అందరినీ గుడ్డిగా నమ్మరాదని, మీ పట్ల ఎదుటి వ్యక్తి ప్రవర్తనపై అనుమానం కలిగితే తల్లిదండ్రులకుగానీ, ఉపాధ్యాయులకుగానీ, పోలీసువారికిగానీ, న్యాయస్థానాలకుగానీ తెలియజేయాలని, మీకు న్యాయం అందేటట్లు చూడడానికే న్యాయస్థానాలు, మండల న్యాయ సేవా సంస్థ కట్టుబడి ఉన్నాయని, పోక్సో కేసులో నేరం నిరూపితమైతే కఠిన శిక్షలుంటాయని, సావిత్రీబాయి పూలే వంటి సంఘ సంస్కర్తల జీవితాల నుండి స్ఫూర్తిని పొందాలని, చరిత్రలో నిలిచిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవలసిన అవసరం ఉందని" భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి మరియు సంస్థ చైర్మన్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి గౌరవ Dr. B. లక్ష్మీనారాయణ అన్నారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించుటకు జాగృతి పథకంలో భాగంగా "సురక్షిత్ బచ్పన్ సురక్షిత్ భవిష్య" అనే నినాదంతో స్థానిక తిరుమల స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహనా సదస్సుకు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని పోక్సో చట్టంపై విపులంగా అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోక్సో చట్టంపై ఎంత అవగాహన ఉందో తెలుసుకునేందుకు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) శ్రీమతి P. హనీష మాట్లాడుతూ "పోక్సో కేసుల్లో ముద్దాయిలు చెప్పే మాయమాటలు నమ్మి, బాధితురాలు మోసపోతుంటారనీ, అటువంటి మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని" అన్నారు. 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ శ్రీమతి N. జ్యోతి మాట్లాడుతూ "పోక్సో కేసుల్లో నేరం రుజువైతే 5 సంవత్సరాల నుండి తీవ్రతను బట్టి జీవిత కాలం జైలు శిక్షలుంటాయని, పిల్లలు ఏ విషయన్నైనా స్నేహితులతో పంచుకున్నట్టే తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని, అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలతో స్నేహంగా మెలగాలని" అన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్), 1వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ A. రమేష్, కాలేజీ అకాడమిక్ డీన్ B. సురేష్ రెడ్డి తదితరులు పోక్సో చట్టం తీవ్రతను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు విజయ్ కుమార్, సురేష్ కుమార్, సుబ్బరాజు, ప్యానల్ న్యాయవాదులు వెంకటరమణ, అంబేద్కర్, ఉమారాణి, శ్రీలక్ష్మి , ఉష, మహిమా జ్యోతి, పద్మ, సునీత, మీడియేషన్ న్యాయవాది హరి, డిప్యూటీ తహసిల్దార్ నాగార్జున, VRO యోహాను, పారా లీగల్ వాటంటీర్ సుధామ, కాలేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి పొంగిలేటి ఉన్నత స్థాయి సమీక్ష

**- రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించడమే లక్ష్యం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



విజేత, మణుగూరు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, నిధుల మంజూరు తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని సాగునీటి రంగంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రతి ఎకరాకూ నీరందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

పులుసుబొంత ప్రాజెక్టు కరకగూడెం మండలం
కరకగూడెం మండల పరిధిలో ప్రతిపాదిత పులుసుబొంత ప్రాజెక్టు ద్వారా సుమారు 4,500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ను ఆదేశించారు. అలాగే ఫారెస్ట్ క్లియరెన్స్‌కు (అటవీ శాఖ అనుమతులు) సంబంధించిన అన్ని అడ్డంకులను తొలగించేందుకు అధికారులతో చర్చించి, వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

రేగులగండి ప్రాజెక్టు మణుగూరు మండలం
మణుగూరు మండలంలోని రేగులగండి ప్రాజెక్టు ద్వారా సుమారు 2,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ప్రస్తుతం ఈ పనులు సజావుగా సాగుతున్నాయి. గతంలో ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తుచేస్తూ, మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.
మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
అశ్వాపురం మండలం పరిధిలోని మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా సుమారు 16,000 ఎకరాలకు సాగునీరు అందించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశారు. దాదాపు రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు ప్రస్తుతం అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఈ మే నెల చివరి నాటికి లేదా వచ్చే జూన్ నాటికి ఈ పనులు పూర్తి కానున్నాయి.

ఈ ప్రాజెక్టు పనులు పూర్తయిన వెంటనే 'రైట్ కెనాల్' కు నీటి విడుదల సాధ్యమవుతుంది. అయితే, 'లెఫ్ట్ కెనాల్' పనులకు ఇంకా అదనపు నిధులు కావాల్సి ఉన్నందున, దానికి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని మంత్రి పొంగిలేటి అధికారులను ఆదేశించారు.దోమలవాగు చెరువు మినీ రిజర్వాయర్ బూర్గంపాడు మండలం బూర్గంపాడు మండలంలోని దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్ (బ్యాలెన్సింగ్ రిజర్వాయర్)గా అభివృద్ధి చేయడం ద్వారా సుమారు 14,000 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించే అవకాశముంది. ఈ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం ములుగు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన ల్యాండ్ అక్విజిషన్, ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు.

అధికారులకు మంత్రి కీలక ఆదేశాలుఈ సమీక్షా సమావేశంలో పినపాక నియోజకవర్గ పరిధిలోని వివిధ ఎత్తిపోతల పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు తాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు, రైతులకు తక్షణ ప్రయోజనం చేకూరేలా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, అవసరమైన నిధుల మంజూరు, సాంకేతిక అనుమతులు, పరిపాలనా ముందడుగులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి గారు ఆదేశించారు.పినపాక నియోజకవర్గంలో సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు ముఖంలో నవ్వులు పూయించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కమిటీ డైరెక్టర్ శివకృష్ణకు అభినందనలు

**- జనసేన జిల్లా అధ్యక్షులు చినబాబు, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు ను కలిసిన శివకృష్ణ**



విజేత, భీమవరం : ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పని చేయాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు), ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన యర్రంశెట్టి శివకృష్ణ గురువారం భీమవరంలో జనసేన జిల్లా అధ్యక్షులు చినబాబు, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. భీమవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన సభ్యులు కృషి చేయాలన్నారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నాయకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# వీరన్నపాలెంలో ఘనంగా జాతీయ స్థాయి నాటక పోటీలు ప్రారంభం

**- ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్**



విజేత, వీరన్నపాలెం : పర్చూరు నియోజకవర్గంలోని వీరన్నపాలెం గ్రామంలో కళాని కేతన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 9వ జాతీయ స్థాయి సాంఘిక నాటక పోటీలుఘనంగాప్రారంభమయ్యాయి. డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళలను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్న ముత్తవరపు సురేష్‌కు మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా “కళావిభూషణ్" అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.అనంతరం మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ వీరన్నపాలెం విద్యా, వ్యాపార, కళా రంగాల్లో ఎంతో చైతన్యవంతమైన గ్రామమని కొనియాడారు. వలసల కారణంగా దూరమైన బంధుమిత్రులందరినీ ఇలాంటి కళాపరిషత్ కార్యక్రమాలు ఒకచోటకు చేర్చి, గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. సామాజిక రుగ్మతలపై నాటికల ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్న కళాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొల్లా సుభాష్, యార్లగడ్డ రఘు బాబు, శ్రీమతి యార్లగడ్డ రజిని, కళాపరిషత్ అధ్యక్షులు యమున కుమార్, గోరంట్ల రాంబాబు, మండెపూడి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రీత్యా భీమవరం శంకుస్థాపన చేయలేకపోయా - డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**- జనసేన ఉద్యమి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు**






విజేత, భీమవరం : మంగళగిరిలో జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన జనసేన ఉద్యమి ఆత్మీయ సమావేశంలో భీమవరం ఎమ్మెల్యే రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొన్నారు. ఆరోగ్య కారణాల రీత్యా భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు భీమవరం శంకుస్థాపన కార్యక్రమాన్ని చేయలేకపోయానని సభలో పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పరంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకువెళుతూ, జనసేన ఉద్యమి సభ్యత్వాల నమోదులో కీలకంగా వ్యవహరించిన జనసేన సాధక్ ల ఆత్మీయ సమావేశంలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.